# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | శుక్రవారం - 09 - మే - 2025 | సంపుటి : 2 | సంచిక : 348 | పేజీలు : 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




## పంజాబ్ X ఢిల్లీ మ్యాచ్ రద్దు

ఐపీఎల్ 18 సీజన్‌లో భాగంగా ధర్మశాల స్టేడియంలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతోన్న మ్యాచ్ అర్ధంతరంగా రద్దయింది. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో జమ్మూలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. జమ్మూ లక్ష్యంగా పాక్ దాడులకు తెగబడుతోంది. దీంతో భద్రతాపరంగా సమస్యలు తలెత్తకూడదనే ఉద్దేశంతో మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. స్టేడియంలో ప్రేక్షకులు పూర్తిగా బయటకు వెళ్లే వరకు ఒక స్టాండ్ వైపు మాత్రమే లైట్స్ ఆన్ చేసి ఉంచారు. తొక్కిసలాట జరగకుండా ప్రేక్షకులు సురక్షితంగా బయటకు వెళ్లేలా స్థానిక పోలీసులు, భారత సైనిక బలగాలు జాగ్రత్తలు తీసుకున్నాయి.

## దేశ వ్యతిరేక ప్రచారంపై కఠిన చర్యలు
## రాష్ట్రాలకు హోంశాఖ సూచనలు



సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో హోం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు పలు సూచనలు చేసినట్లు అధికార వర్గాలు గురువారం తెలిపాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తోంది. ఈక్రమంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు హోంశాఖ పలు సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే ఖాతాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ఆయా సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాలని పేర్కొంది. ఈసందర్భంగా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రభుత్వాలకు, భద్రతా దళాలకు మధ్య కమ్యూనికేషన్ సంబంధాలు పెంచాలని పిలుపునిచ్చింది.





## ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

### దేశభక్తి ర్యాలీకి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం

- ఉగ్రవాద స్థావరాలపై విజయవంతమైన దాడులకు సంఘీభావం
- ముఖ్యమంత్రి నేతృత్వంలో నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ
- ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారికి భూమిపై స్థానం లేదు
- 140 కోట్ల మంది భారతీయులు ఒకటిగా నిలవాలని పిలుపు
- ఎన్నికలతో భిన్నాభిప్రాయాలు ఒకవైపు – జాతి భద్రతపై ఏకమై మద్దతు
- భారత్ శాంతికి అంకితమైన దేశం, కానీ అవసరమైతే కఠిన చర్యలు
- ప్రపంచ పటంలో పాక్ లేకుండా చేసే శక్తి భారత్‌కి ఉందని హెచ్చరిక

వివరాలు 2లో..

## 100 మందిని మట్టుబెట్టాం: రాజ్‌నాథ్ సింగ్



- భారత్ మెరుపుదాడులు – మురీద్కే, బహవల్పూర్‌లో ఉగ్ర శిబిరాలు నేలమట్టం
- ఉపగ్రహ చిత్రాలతో మాక్సర్ టెక్నాలజీస్ ధృవీకరణ – దాడికి ముందు, తర్వాత స్పష్టమైన వ్యత్యాసం
- ప్రధాని మోదీ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం
- రాజకీయాలకు ఆస్కారంలేని సంక్షోభం – ప్రతిపక్షాల తటస్థ సహకారం
- లష్కరే తయ్యిబా, జైషే మహ్మద్ ఉగ్ర శిబిరాలపై నిశిత దాడులు
- సైనిక స్థావరాలకు హాని చేయకుండా ఉగ్ర లక్ష్యాలే గమ్యం
- భారత సైన్యానికి దేశవ్యాప్తంగా భారీ మద్దతు
- సోషల్ మీడియాలో శాటిలైట్ చిత్రాలు వైరల్

2 లో..



## పాకిస్థాన్ మిస్సైల్ దాడి..
## S-400 సుదర్శన చక్రంతో సమర్థంగా తిప్పికొట్టిన భారత్

2 లో..

- భారత్‌పై మిస్సైల్ దాడి: 15 నగరాలను లక్ష్యంగా చేసుకున్న పాక్
- భారత ఆర్మీ స్పందన: మిస్సైళ్లను అడ్డుకున్న అత్యాధునిక రక్షణ వ్యవస్థ
- S-400 సుదర్శన చక్రం శక్తి: ఏక కాలంలో 80 లక్ష్యాలను గుర్తించగల సామర్థ్యం
- రష్యా తయారు చేసిన సిస్టమ్: 600 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలపై దాడి
- భారత్‌కు 2018లో రష్యాతో ఒప్పందం: మొదటిసారిగా యుద్ధ స్థితిలో వినియోగం
- శత్రుదేశాలకు సంకేతం: భారత రక్షణ శక్తికి పాక్ ఇచ్చిన గుర్తింపు



## నూతన పోప్.. రాబర్ట్ ప్రివోస్ట్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాదాపు 140 కోట్ల మంది క్యాథలిక్‌ల కొత్త మత గురువుగా రాబర్ట్ ఫ్రాన్సిస్ ప్రివోస్ట్ ఎన్నికయ్యారు. 69 ఏళ్ల ప్రివోస్ట్ పోప్ లియో 14 పేరుతో 267వ పోప్‌గా అధికారం చేపట్టనున్నారు. వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ బసిలికాలో సమావేశమైన 133 మంది కార్డినల్స్ కొత్త పోప్‌ను గురువారం ఎన్నుకున్నారు. కొత్త పోప్‌ను ఎన్నుకున్నందుకు సూచనగా సెయింట్ పీటర్స్ బసిలికాలోని సిస్టైన్ చాపెల్ నుంచి తెల్లని పొగను వదిలారు.

ఆ తర్వాత 70 నిమిషాలకు చర్చిలోని సెంట్రల్ బాల్కనీ నుంచి ఫ్రెంచ్ కార్డినల్ డొమినిక్ మంబెర్టీ లాటిన్ భాషలో 'హబెమస్ పాపమ్'(మనకు కొత్త పోప్ వచ్చారు) అని ప్రకటించారు. ఆ వెంటనే వాటికన్‌లో సంబరాలు మొదలయ్యాయి. చర్చి ముందు గుమికూడిన వేలమంది క్రైస్తవులు 'వివా ఇల్ పాపా'అని నినదించారు. పోప్ ఫ్రాన్సిస్ ఇటీవల అనారోగ్యంతో మరణించటంతో కొత్త పోప్‌ను ఎన్నుకున్నారు.



## ఉగ్ర ముసుగుతో దాడి చేసిన పాక్‌కు భారత్ శక్తివంతమైన బదులు

- క్షిపణులు, డ్రోన్లతో పాక్ దాడులు – జమ్మూ, పంజాబ్, రాజస్థాన్ లక్ష్యం
- భారత్ గగనతల రక్షణ వ్యవస్థ విజయవంతం – 8 డ్రోన్లు, 3 యుద్ధవిమానాలు కూల్చివేత
- భారత సైన్యం ప్రతీకారం – పాక్‌లోని రక్షణ వ్యవస్థలు ధ్వంసం
- జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లో భద్రతా హెచ్చరికలు
- పాక్ చొరబాటు యత్నం విఫలం – సరిహద్దుల్లో కాల్పుల ఉత్పాతం
- పాక్ ప్రచార యుద్ధం – అబద్ధపు సమాచారం వ్యాప్తి
- భారత ప్రభుత్వ అత్యవసర సమావేశాలు – ప్రధాని మోదీ సమీక్ష
- సరిహద్దుల్లో విద్యుత్, కమ్యూనికేషన్ నిలిపివేత – పౌరుల అప్రమత్తత
- ఐక్యరాజ్యసమితి ఆందోళన – ఉద్రిక్తతలపై మౌలిక స్పందన

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగట్టింది. రెచ్చగొట్టే ధోరణిని మళ్లీ ప్రదర్శించింది. గురువారం రాత్రి క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లు, యుద్ధ విమానాలను మన దేశంపైకి ప్రయోగించింది. సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూ కశ్మీర్, రాజస్థాన్, పంజాబ్‌లపైకి వాటిని వదిలింది. జమ్మూ విమానాశ్రయంతోపాటు సరిహద్దుల్లోని పలు సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. 35 నిమిషాలపాటు సాగిన ఈ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. 8 డ్రోన్లను, 3 ఫైటర్ జెట్లను కూల్చేసింది. పాక్ పైలట్‌ను భారత సైన్యం బందీగా పట్టుకుంది.

మిగతా 7లో..



## కర్రిగుట్టల్లో భారీ పేలుడు, కాల్పులు

### ముగ్గురు గ్రేహౌండ్స్ కమాండోలు వీరమరణం

- గాయపడ్డ జవాన్లలో ఒకరిని హైదరాబాద్‌కు తరలింపు
- 17వ రోజుకు చేరిన కగార్ ఆపరేషన్ – మావోయిస్టులపై ముమ్మరంగా కూంబింగ్
- మృతదేహాలను ఎంజీఎం మార్చురీకి తరలింపు – నలుగురు గంటల పాటు పోస్టుమార్టం
- పోస్టుమార్టం నివేదిక: బుల్లెట్ల గాయాల వల్ల మృతి
- కామారెడ్డి జిల్లా యువ పోలీసు జవాన్ వడ్ల శ్రీధర్ పెళ్లయి 9 నెలలే
- మావోయిస్టుల హెచ్చరిక: ప్రజలు కర్రిగుట్టల వైపు రావొద్దు
- ఐఈడీ పేలుళ్ల ఘటనపై కేసు నమోదు, విచారణ ప్రారంభం

2 లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# కర్రిగుట్టల్లో భారీ పేలుడు, కాల్పులు

**ముగ్గురు గ్రేహౌండ్స్ కమాండోలు వీరమరణం**

**గాయపడ్డ జవాన్లలో ఒకరిని హైదరాబాద్‌కు తరలింపు**

**17వ రోజుకు చేరిన కగార్ ఆపరేషన్ – మావోయిస్టులపై ముమ్మరంగా కూంబింగ్**

**మృతదేహాలను ఎంజీఎం మార్చురీకి తరలింపు – నలుగురు గంటల పాటు పోస్టుమార్టం**

**పోస్టుమార్టం నివేదిక: బుల్లెట్ల గాయాల వల్ల మృతి**

**కామారెడ్డి జిల్లా యువ పోలీసు జవాన్ వడ్ల శ్రీధర్ పెళ్లయి 9 నెలలే**

**మావోయిస్టుల హెచ్చరిక: ప్రజలు కర్రిగుట్టల వైపు రావొద్దు**

**ఐఈడీ పేలుళ్ల ఘటనపై కేసు నమోదు, విచారణ ప్రారంభం**

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చ ట్లు)

కర్రిగుట్టలు మరోసారి దద్దరిల్లాయి. ములుగు జిల్లా వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుట్టల పైనున్న పెనుగోలు గ్రామ సమీప నూగూరు అటవీ ప్రాంతంలో అమర్చిన మందుపాతరలను మావోయిస్టులు పేల్చేశారు. అనంతరం కాల్పులు జరిపారు. ఈ ఘటనలో గ్రే హౌండ్స్‌కు చెందిన కమాండోలు వడ్ల శ్రీధర్ (జేసీ4973/పీసీ1785), ఎన్.పవన్‌కల్యాణ్ (జేసీ10541/పీసీ) టి.సందీప్ (జేసీ 4638/పీసీ8124) అక్కడికక్కడే మృతి చెందారు.

పైడిపల్లికి చెందిన అర్ఎస్ఐ సీహెచ్ రణధీర్ గాయపడ్డారు. మరో ఇద్దరు జవాన్లు కూడా గాయపడినట్లు సమాచారం. కాగా మెరుగైన వైద్యం కోసం రణదీర్‌ను హైదరాబాద్‌కు తరలించినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ ప్రకటించారు. ఆయన ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. మృతదేహాలను ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించారు.

కర్రిగుట్టల్లో చేపట్టిన కగార్ ఆపరేషన్ 17 రోజులకు చేరుకుంది. కర్రి గుట్టలను చుట్టుముట్టిన భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం కూంబింగ్‌ను ముమ్మరం చేశాయి. ఈ క్రమంలోనే బుధవారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకోగా భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందారు. ఈ నేపథ్యంలో కూంబింగ్ కోసం వచ్చే దళాలను మావోయిస్టులు లక్ష్యంగా చేసుకుని ముందే అమర్చిన మందుపాతరలను రిమోట్ల సహాయంతో పేల్చివేసినట్లు తెలుస్తోంది. 35 - 40 మందితో కూడిన మావోయిస్టుల బృందం (మహిళలు కూడా ఉన్నారు) ఇందులో పాల్గొన్నట్టు సమాచారం.

మృతదేహాలు పరిశీలించిన మంత్రి, డీజీపీ

గ్రేహౌండ్స్ కమాండర్ల మృతదేహాలను రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క, డీజీపీ జితేందర్, గ్రేహౌండ్స్ ఏడీజీ స్టీఫెన్ రవీంద్ర, ఎమ్మెల్యేలు నాగరాజు, రాజేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, ము లుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ మార్చురీ వద్ద పరిశీలించారు.

ఈ ఘటనపై వాజేడు పోలీస్‌స్టేషన్‌లో సెక్షన్ 62, 148, 191(1), 191(3), 103, 109 ఆర్/డబ్ల్యూ 190 బీఎన్ఎస్, సెక్షన్ 25(1-బీ)(ఏ), 27 ఏఆర్ఎమ్ఎస్ యాక్ట్, సెక్షన్ 10, 13 ,18,20, కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీజీపీ తెలిపారు. కాగా మందుపాతర్ల పేలుడులో మరణించిన కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రానికి చెందిన వడ్ల శ్రీధర్ (30)కు 9 నెలల క్రితమే వివాహమైనట్లు తెలిసింది.

నాలుగు గంటల పాటు పోస్టుమార్టం

మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో వరంగల్ ఎంజీఎం మార్చురీకి చేరుకున్న పోలీసుల మృతదేహాలకు ఫోరెన్సిక్ నిపుణులు నాలుగు గంటల పాటు పోస్టుమార్టం జరిపారు. బుల్లెట్ల గాయాలతోనే జవాన్లు మృతి చెందినట్లు ఫోరెన్సిక్ డాక్టర్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు: డీజీపీ

ములుగు జిల్లా వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఐఈడీల కోసం సెర్చ్ ఆపరేషన్ చేస్తున్న పోలీసుల పై దూరంలో మాటేసిన మావోయిస్టులు మందుపాతరలు పేల్చారని డీజీపీ తెలిపారు. సెర్చ్ బృందాన్ని లక్ష్యంగా చేసుకుని విచక్షణా రహితంగా భారీ కాల్పులకు తెగబడ్డారని చెప్పారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురు కాల్పులు జరపడంతో మావోయిస్టులు కాల్పులు ఆపేసి పారిపోయారన్నారు.

ప్రజలెవరూ కర్రిగుట్టల వైపు రావొద్దు: మావోయిస్టులు

పోలీసుల వలలోపడి ప్రజలెవరూ కర్రిగుట్టల వైపు రావొద్దని మావోయిస్టులు మరోమారు హెచ్చరించారు. ఈ మేరకు మావోయిస్టు వెంకటాపురం-వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరిట గురువారం ఒక లేఖ విడుదల అయ్యింది. 'పోలీసు బలగాల కగార్ దాడి నుంచి రక్షణ పొందడానికి కర్రిగుట్టలపై బాంబులు అమర్చాం. ఈ విషయం ప్రజలకు వివిధ రూపాల్లో తెలియజేశాం.

అయినా కొంతమంది ఆదివాసీ, ఆదివాసీయేతర ప్రజలకు పోలీసులు మాయ మాటలు చెప్పి నమ్మిస్తూ, డబ్బులు ఇస్తూ ఇన్‌ఫార్మర్లుగా మార్చుకుంటున్నారు. షికారు పేరుతో వారిని కర్రిగుట్టల వైపు పంపిస్తున్నారు. మా రక్షణ కోసం అమర్చిన బాంబులు పేలి వారు చనిపోతున్నారు. కాబట్టి ప్రజలెవరూ కర్రిగుట్టల వైపు రావొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం..'అని ఆ లేఖలో పేర్కొన్నారు.




# జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజార్ హతం

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

ఐసీ814 విమానం హైజాక్‌లో కీలక సూత్రధారి జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజార్ హతమయ్యారు. భారత్ సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో అజార్ స్థావరం సైతం ధ్వంసమయ్యింది. జైషే మహ్మద్ ఉగ్రమూకలో అబ్దుల్ రవూఫ్ పనిచేశారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో 100 మందికి పైగా ఉగ్రవాదులు మృతి చెందారు. వారిలో అబ్దుల్ రవూఫ్ అజార్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. జైషేను స్థాపించిన మసూద్ అజార్ సోదరుడే అబ్దుల్ రవూఫ్ అజార్.

కాగా, పాకిస్తాన్‌లోని బహావల్పూర్ నగరంలో భారత్ జరిపిన దాడుల్లో ఉగ్రసంస్థ జైషే మొహమ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజార్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. మసూద్ అజార్ కుటుంబంలో పది మంది హతమయ్యారు. బహావల్పూర్‌లోని జామియా మసీద్ సుభాన్ అల్లాహ్ శిబిరం సముదాయంపై భారత్ జరిపిన క్షిపణి దాడిలో అజార్ సోదరి, ఆమె భర్త, అజార్ మేనల్లుడు, అతని భార్య, మరో మేనల్లుడు, ఉమ్మడి కుటుంబంలోని ఐదుగురు చిన్నారులు చనిపోయారు. వీరితోపాటే అజార్‌కు అత్యంత సన్నిహితమైన వ్యక్తి, అతని తల్లి, మరో ఇద్దరు వ్యక్తులూ మరణించారు. ఈ దాడిలో అబ్దుల్ రవూఫ్ అజార్ గాయపడ్డారు. చికిత్స పొందుతూ గురువారం అజార్ కన్నుమూశాడు.

1999లో ఐసీ-814 విమానాన్ని హైజాక్ చేశాక దానిని విడిచిపెట్టాలంటే మౌలానా మసూద్ అజార్‌ను వదిలేయాలని హైజాకర్లు డిమాండ్ చేయడం, తప్పని పరిస్థితుల్లో అజార్‌ను జైలు నుంచి వదిలేయడం తెల్సిందే. విడుదలైన నాటి నుంచి అజార్ పాకిస్తాన్ కేంద్రంగా ఉగ్రకార్యకలాపాలను ఉధృతం చేశాడు. సుభాన్ శిబిరం అలియాస్ ఉస్మానో అలీ క్యాంపస్‌గా పిలుచుకునే ఈ ప్రాంగణాన్ని జైషే ఉగ్రసంస్థ ప్రధాన కార్యాలయంగా అజార్ వినియోగించుకుంటున్నాడు. 18 ఎకరాల ఈ ప్రాంతం నుంచే జైషే ఉగ్రసంస్థలోకి కొత్త వాళ్ల రిక్రూట్‌మెంట్లు, విద్వేష బోధన, శిక్షణ, నిధుల సేకరణ తదితర కార్యకలాపాలు కొనసా గుతుంటాయి. 2019 మేలో అజార్‌ను ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. 2019 ఏప్రిల్ తర్వాత అజార్ పెద్దగా బహిరంగ కార్యక్రమాల్లో కనిపించలేదు. బహావల్పూర్‌లోనే ఉంటున్నట్లు గతంలోనే నిఘా సమాచారం భారత్‌కు అందింది. 2001లో భారత పార్లమెంట్‌పై దాడి, 2000లో జమ్మూకశ్మీర్ అసెంబ్లీపై దాడి, 2016లో పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై దాడి, 2019లో పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడులకు మసూద్ అజార్ సూత్రధారి అని తెలుస్తోంది.

## గగన్‌యాన్ వ్యోమగామిని వెనక్కి పిలిచిన వాయుసేన

పాక్‌తో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గగన్‌యాన్ వ్యోమగామి అజిత్ కృష్ణన్‌ను వాయుసేన వెనక్కి పిలిపించింది. భారత్ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ కోసం వాయుసేన నుంచి ఎంపికైన వారిలో అజిత్ కూడా ఒకరు. తాజాగా దిల్లీలో నిర్వహించిన గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన.. ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ''ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఐఏఎఫ్ నుంచి నాకు పిలుపొచ్చింది'' అని తెలిపారు. వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా.. గగన్‌యాన్ యాత్రకు ఎంపికయ్యారు. భారత నేల నుంచి స్వదేశీ వ్యోమనౌకలో అంతరిక్షంలోకి వెళ్లనున్న మొదటి భారతీయ బృందం వీరే. 2027లో ఈ యాత్ర జరగనుంది. దీనికోసం అజిత్, అంగద్



ప్రస్తుతం భారత్‌లో శిక్షణ పొందుతుండగా.. శుభాంశు శుక్లా, నాయర్ అమెరికాలో శిక్షణ తీసుకుంటున్నారు. అజిత్.. 2003లో ఐఏఎఫ్‌లో చేరారు. వాయుసేనలో ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా ఉన్నారు. 2900 గంటలకు పైగా పలురకాల యుద్ధ విమానాల్ని నడిపిన అనుభవం ఆయన సొంతం. ఇదిలాఉంటే.. మరో వ్యోమగామి మే 29న శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పయనం కానున్నారు.



# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చ ట్లు)

> **140 కోట్ల మంది భారతీయులమంతా ఒక్కటే. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవటంలో అందరూ ఏకం కావాలి. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలి. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీల మధ్య భిన్న అభిప్రాయాలు ఉండాలి. ప్రపంచ దేశాల్లోనే భారత్ ఒక గొప్ప దేశంగా నిలబడింది. భారత్ అనుసరిస్తున్న శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దు. పహల్గాంలో మహిళల సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్ సరైన జవాబు. భారత్ తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదు.**
>
> **– రేవంత్ రెడ్డి, సీఎం**

దేశంపై దాడికి పాల్పడిన వారిని పూర్తిస్థాయిలో నిర్మూలించే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు పూర్తిస్థాయిలో మద్దతిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేసిన భారత సైన్యానికి మద్దతుగా రాష్ట్రప్రభుత్వం సంఘీభావ ర్యాలీ నిర్వహించింది.

ఒకే గొంతుకై, ఒకే స్వరంతో గళం వినిపిద్దాం : సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్ వరకు నిర్వహించిన ర్యాలీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత సైన్యానికి నైతిక మద్దతు తెలిపే సంఘీభావ ర్యాలీలో రేవంత్ రెడ్డి ముందుండి నడిచారు. ఆ కార్యక్రమానికి సైన్యం, నౌకాదళం, వైమానిక దళానికి చెందిన అధికారులు, సచివాలయ ఉద్యోగులతోపాటు పెద్దసంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ముష్కరుల దాడిలో అమరులైన వారికి అంజలి ఘటించారు. దేశ పౌరుడిగా మన సాయుధ దళాలకు అండగా నిలుస్తున్నామన్న ఆయన అంతా ఒకే గొంతుకై, ఒకే స్వరంతో గళం వినిపిద్దామని పిలుపునిచ్చారు. పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలి : ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకుంటే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లేనని, ఈ భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లేనని అన్నారు. 140 కోట్ల మంది భారతీయులమంతా ఒక్కటేనని అన్నారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవటంలో అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా సందేశం : ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీల మధ్య భిన్న అభిప్రాయాలు ఉండాలని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని తెలిపారు. ప్రపంచ దేశాల్లోనే భారత్ ఒక గొప్ప దేశంగా నిలబడిందని, భారత్ అనుసరిస్తున్న శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దని పేర్కొన్నారు. పహల్గాంలో మహిళల సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్ సరైన జవాబు అని తెలిపారు. భారత్ తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదని హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉందని, ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నామని అన్నారు.

# S-400 సుదర్శన చక్రంతో సమర్ధంగా తిప్పికొట్టిన భారత్



**భారత్‌పై మిస్సైల్ దాడి: 15 నగరాలను లక్ష్యంగా చేసుకున్న పాక్**

**భారత ఆర్మీ స్పందన: మిస్సైళ్లను అడ్డుకున్న అత్యాధునిక రక్షణ వ్యవస్థ**

**S-400 సుదర్శన చక్రం శక్తి: ఏక కాలంలో 80 లక్ష్యాలను గుర్తించగల సామర్థ్యం**

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

ఇండియా పాకిస్థాన్ మధ్య వార్ కొనసాగుతూనే ఉంది. యుద్ధం ప్రకటించకపోయినా రెండు దేశాలు ఒకదానిపై మరొకటి దాడులకు పాల్పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్ భారత్ లోని 15 నగరాల్లోని ఆర్మీ స్థావరాలపై పై మిస్సైల్ దాడి చేసింది. కాగా ఆ మిస్సైల్ దాడిని భారత ఆర్మీ సమర్థవంతంగా అడ్డుకుని మిస్సైల్‌ను నాశనం చేసింది. దీనికోసం భారత ఆర్మీ S400 సుదర్శన చక్రను ఉపయోగించింది. ఇది ఒక అత్యాధునిక క్షిపని వ్యవస్థ.. ఒకేసారి సుదర్శన చక్ర 15 నగరాలపై జరిగిన మిస్సైల్ దాడులను అడ్డుకోగలిగింది అంటే ఎంత పవర్ ఫుల్‌గా ఉంటుందో అర్థం చేసుకవచ్చు. దీనికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. సుదర్శన చక్ర అనేక లేయర్స్ కలిగిన రక్షణ వ్యవస్థ. ఏక కాలంలో 400 కిలోమీటర్ల నుండి డ్రోన్, ఫైటర్ జెట్లు మరియు బాలిస్టిక్ క్షిపణులను నాశనం చేయగలిగే సామర్థ్యం దీనికి ఉంది. ఏక కాలం దాదాపు 80 లక్ష్యాలను ఇది ట్రాక్ చేసి నాశనం చేస్తుంది. ఒకేసారి 36 లక్ష్యాలను సుదర్శన చక్ర సాధిస్తుంది. దీనిని రష్యాకు చెందిన అల్మాస్ యాంటే కంపెనీ తయారు చేసింది. 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా ఇది సులభంగా గుర్తించి దాడి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2018వ సంవత్సరంలో భారత్ దీనిని రష్యాతో 5.43 బిలియన్ల ఒప్పందంపై సంతకం చేసుకుని కొనుగోలు చేసింది. కాగా మొదటిసారి పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో దీనిని ఉపయోగించి పాక్ డిఫెన్స్ వ్యవస్థను నాశనం చేసింది. ఈ దెబ్బతో ఇండియన్ ఆర్మీ పవర్ పాకిస్థాన్ కే కాకుండా మన శత్రుదేశాలు అన్నింటికీ తెలిసింది. ఇక దీని పేరు S400 ట్రయాంఫ్ కాగా భారత్‌లో దీనిని విష్ణుమూర్తి చేతిలో ఉండే విష్ణు చక్రం పేరుతో సుదర్శన చక్ర అని పిలుస్తున్నారు.

# 100 మందిని మట్టుబెట్టాం: రాజ్‌నాథ్ సింగ్

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

పహెల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకా రం తీర్చుకుందని, ఆపరేషన్ సిందూర్ లో భాగంగా ఇప్పటి వరకు కనీసం వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టామని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. ఇవాళ ప్రధాని మోదీ అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో రక్షణ మంత్రి మాట్లాడుతూ.. ఈ సమయంలో పరిస్థితిని మరింత తీవ్రతరం చేయకూడదని భారతదే శం కోరుకుంటున్నప్పటికీ, పాకిస్తాన్ దాడి చేస్తే అది ప్రతీకారం తీర్చుకుంటుందని క్లారిటీ ఇచ్చారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా మద్దతు ఇస్తామని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసు కునేందుకు ఆపరేషన్‌కు ముందు, తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నప్ర భుత్వ నిర్ణయాన్ని రాహుల్ అభినందించారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కీలక సమావేశానికి ప్రధాని గైర్హాజరుపై ప్రశ్నించారు. కీలక సమావేశానికి రాలేదని అన్నారు. ఇది సంక్షోభ సమయమని, తాము విమర్శల జోలికి వెళ్లడం లేదని అన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు సమావేశంలో పరిణతిని ప్రదర్శిం చారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. "దేశం ఇంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో, రాజకీయాలకు చోటు లేదు. అందరు నాయకులు ఏకగ్రీవంగా సాయుధ దళాలను ప్రశంసించారు. ప్రభుత్వా నికి, సైన్యానికి మద్దతుగా నిలిచారు. ఎవరికీ వ్యతిరేకత లేదు" అని ఆయన అన్నారు.



ఆపరేషన్ సిందూర్ కు చేపట్టిన భారత సైన్యానికి దేశం యావత్తూ జేజేలు పలు కుతోంది. ఈ తరుణంలో రెండు ఉగ్రస్థావరా లను ఎలా గుర్తించారు.. ఎలా మట్టుపెట్టామ న్న విషయాలకు సంబంధించిన శాటిలైట్ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. భారత సాయుధ దళాలు కచ్చితమైన సైనిక దాడులు నిర్వహించిన ఒక రోజు తర్వాత, కొత్త ఉపగ్రహ చిత్రాలు బయటికి వచ్చాయి. మాక్సర్ టెక్నాలజీస్ నుంచి వచ్చిన ఉపగ్రహ చిత్రాల్లో దాడికి ముందు, తరువాత దృశ్యాలను చూడొచ్చు. నిషేధిత ఉగ్రవాద సంస్థల రెండు ప్రధాన కేంద్రాలు బహావల్పూర్, మురిడ్కేలోని ఉగ్ర వాద శిబిరాలపై ఆపరేషన్ ప్రభావాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ దాడుల్లో బహావల్పూర్లోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం, మురీద్కే లోని లష్కరే తయ్యిబా ఉగ్ర క్యాంపు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. వాటి శాటిలైట్ చిత్రాలను మాక్సర్ టెక్నాలజీ తీసింది. భారత్ జరిపిన క్షిపణి దాడితో బహావల్పూర్ లోని మర్కజ్ సుబాన్ డోమ్ కూలిపోయింది. ఇక, మురీద్కే లోని లష్కరే శిబిరం పూర్తిగా నేలమట్టమైనట్లు ఆ చిత్రాల్లో ఉంది. 25 నిమిషాల పాటు భారత్ ఈ మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. పాక్ సైనిక స్థావరాలు, నివాసాలపై దాడి చేయకుండా కేవలం ఉగ్ర శిబిరాల లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక







# ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలి..

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలి
- వైద్య శాఖపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సి.ఎం., వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

గురువారం డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ పని తీరుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సి.దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య శాఖ పని తీరును జిల్లా కలెక్టర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు, వైద్య కళాశాలలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చేయాల్సిన ఏర్పాట్ల ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో తయారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సి.దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జనాభా ఆధారంగా అవసరమైన నూతన పి.హెచ్.సి, సబ్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, ఆసుపత్రి భవనాలు, కూలిపోయే స్థితిలో ఉన్న పి.హెచ్.సి, సబ్ సెంటర్ల ప్రతిపాదనలు అందించాలని అన్నారు.

అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులకు అవసరమైన సిబ్బంది మంజూరు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. షెడ్యూల్ ట్రైబ్ ఏరియాలో 2 అంబులెన్స్ సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు.

సబ్ సెంటర్ నుంచి పి.హెచ్.సి. కు ఎంత సమయంలో చేరుకుంటున్నామో పరిశీలించి నివేదిక అందిస్తే, దాని ప్రకారం అంబులెన్స్ లను మంజూరు చేస్తామని అన్నారు. మొబైల్ ఎన్.సి.డి. సెంటర్ లను మంజూరు చేస్తామని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఖమ్మం వైద్య కళాశాలలో ఉన్న 100 సీట్లను 150 వరకు పెంచుకునేందుకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని 600 పడకలకు విస్తరణ దిశగా చర్యలు తీసుకోవాలని, జనరల్ ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉన్న స్థలం, ఆసుపత్రి ఓ.పి., ఐ.పి. వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, రిసెప్షన్, ఆర్వో ప్లాంట్ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జనరల్ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, ఉమ్మడి జిల్లాల ఆసుపత్రులకు తప్పనిసరిగా ఎం.ఆర్.ఐ. ఉండాలని అన్నారు.

ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. వాస్కులర్ సెంటర్ కు కావలసిన అదనపు సౌకర్యాలు మంజూరు జరుగుతుందని అన్నారు. డయాలసిస్ సౌకర్యాన్ని మరింత విస్తరించాలని అన్నారు. వైద్య కళాశాలలో బాయ్స్ హాస్టల్, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్, స్టాఫ్ క్వార్టర్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో మంత్రి చర్చించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గర్ల్స్ హాస్టల్ కు అవసరమైతే అదనపు భవనం తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన టీచింగ్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాకు వచ్చే వైద్య పరికరాల నిర్వహణ పకడ్బందిగా ఉండాలని అన్నారు. వైద్య కళాశాలకు అత్యవసరంగా కావలసిన బస్సులను వెంటనే మంజూరు చేస్తామని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేసిన సమీక్ష అనుగుణంగా నివేదికలు పంపాలని అన్నారు. వైద్య శాఖ మరింత సమర్థవంతంగా పని చేయాలని, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద అదనపు ఫ్లోర్ నిర్మాణానికి 12 కోట్లు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి కోటి రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. వైద్య కళాశాల వద్ద బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్, అంతర్గత రోడ్లు, 2 బస్సులు, రెండు 108 సర్వీసులు, 4 పి.హెచ్.సి. ల వద్ద 102 సర్వీస్ ల అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.

12 సబ్ సెంటర్ భవనాల పున:నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో అత్యవసరంగా ఎం.పి.హెచ్.ఏ. (ఎం)లు, రేడియాలజిస్ట్ , ఫార్మాసిస్టు, గైనకాలజిస్ట్ అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతన బస్తీ దవాఖానా అవసరం ఉందని అన్నారు.

ఖమ్మం జిల్లాలో గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ ద్వారా చేసే వైద్య చికిత్సలు 3 రెట్లు పెరిగాయని, పాలేరు, సత్తుపల్లికి మంజూరు చేసిన నర్సింగ్ కళాశాలలో స్టాఫ్ కోసం సవరించిన జిఓ విడుదల చేయాలని కోరారు. పాలేరు నర్సింగ్ కళాశాల భవనం 85 శాతం పూర్తయిందని అన్నారు.

నర్సింగ్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, బయోమెట్రిక్ అటెండెన్స్, బెడ్ దగ్గర వైద్యులు సరైన సమయం ఉండేలా చూస్తున్నామని అన్నారు. సీనియర్ సిటిజన్ కోసం ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నామని అన్నారు. బ్రెస్ట్ మిల్క్ సెంటర్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ తో పాక్‌కు గుణపాఠం చెప్పిన భారత్

- మోడీ ఏ చర్య చేపట్టినా 140 కోట్ల భారతీయులు అండగా నిలవాలి
- జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్వినీ రాధమ్మ

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



ఆపరేషన్ విజయవంతం అయిన సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ధన్యవాదములు తెలియజేస్తున్నానని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆ రాధమ్మ మాట్లాడుతూ..

పాక్ లోని ప్రజాప్రతినిదులు, ఉగ్రవాధులను ప్రోత్సహిస్తూ, తీవ్రవాదాన్ని పెంచుతున్నారని మండిపడ్డారు. ఇటీవల కాశ్మీర్ ప్రాంతం పహాల్గం లో పాక్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా చేసిన దాడిలో అమాయకులైన 26 మంది భారతీయ హిందువులు చనిపోయారని, మహిళల ముందు మగవారి బట్టలు విప్పి మతం అడిగి, నుదుటన క్రూరంగా కాల్చి చంపి హిందూ మహిళల నుదుటి సిందూరం తుడిచారు. ఈ చర్యను ప్రపంచం అంత ఖండించింది. పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని అన్నారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు. పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా, భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, 80 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు. వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిధ దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు.

ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని, లేదంటే భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదని హెచ్చరించారు.

అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా, దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పార్టీల కతీతంగా, ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా సంఘీభావం తెలపాలని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్వినీ రాధమ్మ అన్నారు.

# కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ధనుంజయ్ రెడ్డి కి వేధింపులు

- ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న పాలకులు.
- మీడియా స్వేచ్ఛకు భంగం కలిగితే ఊరుకునేది లేదు.
- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ.

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



ప్రభుత్వ పరిపాలన తీరును ఎండగడుతూ వార్తలు రాస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి జర్నలిస్ట్, ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తన ఇంటిపై పోలీసులు దాడి చేశారని వేధింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ అన్నారు. గురువారం హైదరాబాదు లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకులను దేశవ్యాప్తంగా పాలకులు తమ పలుకుబడిని ఉపయోగించి గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు. మీడియా స్వేచ్ఛను కాలరాస్తున్న ప్రభుత్వాలకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగితే జర్నలిస్ట్ యూనియన్లకు అతీతంగా ఒకటై పోరాడుతామని తెలిపారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రజలు, ప్రజాస్వామికవాదులు,మేధావులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛను హరించబోమని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న రాజకీయ నాయకులే వీలైనప్పుడల్లా జర్నలిస్టులపై దాడులకు తెగబడడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రచురించినందుకు ఎంతో మంది జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని గుర్తు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బేషరతుగా ధనుంజయ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



## ఉప ముఖ్యమంత్రి నీ సన్మానించిన వేల్పుల మురళి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నీ గురువారం ఖమ్మం కలెక్టరేట్లో దళిత రత్న అవార్డు గ్రహీత వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి సన్మానించారు. రాష్ట్రంలో అభివృద్ధి పదములు నడిపిస్తున్న జిల్లాను సస్యశ్యామలం చేయటంలో ముందుంటున్నారని అలాగే ఖమ్మంలో ప్రభుత్వ వైద్య కళాశాలకు శంకుస్థాపన చేయటంలో కీలక పాత్ర పోషించిన వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సౌరవతో జిల్లాను అభివృద్ధి పనులు నడిపించడంలో కీలకపాత్ర పోషించారు అలాగే కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా పోలీస్ అధికారులకు జిల్లా యంత్రాంగానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వడ దుర్గాప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు సన్మానించిన వారిలో ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రకాష్‌రావు సొసైటీ డైరెక్టర్ రత్నరాజు ఇసుకల సురేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు





# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

–డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
–జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిప్యూటీ సి.ఎం., వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లినిక్, ఐసియూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసు కున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్ కు ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఔట్ పేషెంట్ సంఖ్య ఎంత ఉంటుంది, ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందిస్తున్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు. ల్యాబ్ లలో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు.

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్ గా అందేలా చర్యలు చేపట్టాలని, సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ, వైద్య ఆరోగ్య శాఖామాత్యులకు వినతిపత్రం అందజేశారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, వైద్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణీందర్ రెడ్డి, ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తులసి

**విద్యార్థిని తులసికి కలెక్టర్ ఆదర్శ్ సురభి నుంచి ప్రశంస పత్రం**

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ ఈ సి ద్వితీయ సంవత్సరంలో విద్యార్థిని తులసి అత్యుత్తమ మార్కులను సాధించింది. వనపర్తి జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన అల్వాల గ్రామానికి చెందిన తులసిని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం కలెక్టర్ కార్యాలయంలో ప్రశంసించారు. ఆమెకు ప్రశంస పత్రంతో పాటు మెమెంటోను అందజేశారు. తల్లిదండ్రుల, ఊరి, కళాశాల గౌరవాన్ని నిలబెట్టిన తులసికి శుభాకాంక్షలు తెలిపారు.



## వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్న

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**

**మెదక్ బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు,**

రేగోడ్ మండల కేంద్రంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారిని గ్రామ పెద్దలు మరియు ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. అనంతరం జాతర సందర్భంగా నిర్వహించిన కుస్తీ పోటీలను వీక్షించి విజేతలకు బహుమతులను ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రధానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వారితోపాటు దిగంబర్ రెడ్డి రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పోలీస్ కృష్ణ,పండరి పాటిల్,మాజీ ఎంపీటీసీ,నారాయణ జాదవ్, మరియు రేగోడు మండల మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: పొట్లపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## టీజీ ఆర్ జె సి సెట్ - 2025 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

- **పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్**
- **పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** మే 10 వ తేదిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 27 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టీజీ ఆర్ జె సి సెట్ 2025 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మునిసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తుతో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పెద్ద శ్రీనివాస్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. గురువారం హైదరాబాద్ లో జరిగిన నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య, డిఎస్ మహేష్, రామచంద్రయ్య, నరేష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వనపర్తి రాజప్రసాదం పునరుద్ధరణకు రూపురేఖలు సిద్ధం

- **ఆర్కిటెక్చర్ సరయు మోరే**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో వనపర్తి రాజప్రసాదం (ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాలగా వ్యవహరిస్తున్న రాజా గారి బంగ్లా) పునరుద్ధరణకు చర్యలు ముమ్మరమయ్యాయి. గురువారం ముంబైకు చెందిన ప్రముఖ ఆర్కిటెక్చర్ సరయు మోరే వనపర్తి చేరుకుని రాజప్రసాదాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, పునరుద్ధరణ అవసరాలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య గార్లు ఆమెకు పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కారం నిర్వహించారు. ఆర్కిటెక్ సరయు మోరే మాట్లాడుతూ.. చరిత్రకు శాశ్వత గుర్తుగా నిలిచే నిర్మాణాలను పరిరక్షించుకోవడం సమాజ బాధ్యత. వనపర్తిలోని ఈ రాజప్రసాదం పునరుద్ధరణకు సంబంధించిన పూర్తిస్థాయి నమూనాను త్వరలోనే సిద్ధం చేసి గౌరవ ఎమ్మెల్యే మేఘారెడ్డి కి సమర్పిస్తాను అని చెప్పారు.ఈ కార్యక్రమంలో బొంబాయి మన్యం కొండ, చుక్క రాజు, వసీం, ఫాషా, రఘు యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలి

- **మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు.**

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు,** ఆర్గానిక్. ఫామింగ్, వ్యవసాయ పనిముట్లపై రైతులు మొగ్గు చూపాలి.

జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిష) సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సూచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు. అధికారులను ఆదేశించారు.

గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధ్యక్షతన కలెక్టరేట్ లో నిర్వహించారు.

ఈ దిశ సమావేశానికి మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎఫ్బి ఎం డైరెక్టర్ సురేష్‌బాబు తో కలిసి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యా, వైద్యం, వ్యవసాయం పరిశ్రమలు, పౌరసరఫరాల, ప్లానింగ్, సంక్షేమ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,గ్రామీణ అభివృద్ధి, శాఖల అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా ఎం.పీ సమీక్షించారు.

ముందుగా గత దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నలు సమాధానాలు రూపంలో అడిగి తెలుసుకున్నారు .

ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్రతి పథకానికి సంబంధించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన పెంపొందించి పథకాలు అందేలా చూడాలన్నారు.

విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టి , ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు,

ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రత్యేక క్లినిక్ చేయడానికి క్లీనింగ్ యంత్రాన్ని ప్రయోగాత్మకంగా మన జిల్లాకు మంజూరు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు.

మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టి పూర్తిచేసిన పనులకు గాను కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు కాలేదని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎంపీ దృష్టికి తీసుకురాగా ఉన్నతాధికారులతో సంప్రదించి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ నిధుల నుండి మండలాల్లో ప్రతి మండలానికి 02 అంగన్వాడి సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సబ్ సెంటర్స్ 20 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన టెండర్ దశలో ఉన్న వాటికి 20 లక్షల వ్యయం సరిపోవటం లేదని అదనపు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ కి ఫ్యాకల్టీ.. ఇన్ఫ్రాస్ట్రక్చర్, లప్రో స్కోపీ కావాలని ఈ సమావేశంలో మెడికల్ సూపర్డెంట్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నర్సాపూర్ గుమ్మడిదల 4 లైన్ల రోడ్ 2025.26 లో శాంక్షన్ అవుతుందని తెలిపారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు జిల్లాలో పత్తి కొనుగోలు, సన్నవర్ కొనుగోలు మార్కెటింగ్, సంబంధిత విషయాలు, వడ్ల కొనుగోలు నిర్వహణ రైతుల ఎకౌంట్లో 48 గంటల్లో డబ్బులు జమ విషయాలు వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల ద్వారా ఆరా తీశారు. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఆర్గానిక్ ఫామింగ్, వ్యవసాయ పనిముట్లు పై రైతులు మొగ్గు చూపేలా అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచార కల్పించాలని ఎంపీ రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు.మార్కెటింగ్ కమిటీలు, నాబార్డ్ గోదాము వివరాలపై సుదీర్ఘ వివరణ ఇవ్వాలని అన్నారు.

జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డుల వివరాలు రేషన్ కార్డు లబ్ధిదారులకు పారదర్శకంగా సన్న బియ్యం సరఫరా, రైస్ మిల్లులో తనిఖీ వివరాలు పిడిఎస్ బియ్యం అమ్ముకున్న విషయంలో కేసు నమోదు మిల్లలను సీజ్ చేయడం సంబంధిత విషయాలను సుదీర్ఘంగా చర్చించారు.

ప్రధానమంత్రి సిరీస్ పథకం అమలు మంజూరైన నిధులు ,లైబ్రరీ, పిల్లలకు విజ్ఞాన విహారయాత్రలు వెచ్చించిన అంశాలను వాటిపై చర్చించారు. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పీఎం విశ్వకర్మ పథకం సమర్థవంతంగా అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. నేషనల్ హైవే ద్వారా చేపట్టిన మెదక్ సిద్దిపేట రోడ్డు, స్టేజ్ వన్ ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంలో నేషనల్ హైవే, ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు గుమ్మడిదలహ నర్సాపూర్ మెదక్ నేషనల్ హైవే 765 డి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు

జిల్లా సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో అంగన్వాడి సెంటర్స్ ద్వారా చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని బాల్య వివాహాలను నిర్మూలించడానికి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు సుకన్య సమృద్ధి యోజన పథకం 40 నందిని ఎన్రోల్మెంట్ చేయడం జరిగిందని, ఐసిడిఎస్ టీచర్ల ద్వారా పదవ తరగతిలో పాసైన విద్యార్థినీ విద్యార్థులను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు సంక్షేమ శాఖ అధికారి హైమావతి ఎంపీ గారికి వివరించగా అంగన్వాడీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బలోపేతం చేసే దిశగా ముందుకు పోవాలన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలనిజిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 5,000 మంది పాపులేషన్ ఉన్న గ్రామపంచాయతీని గుర్తించి, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో పాటు, వీధిలైట్లు కూడా సోలార్ తో వెలిగే విధంగా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య వివరించగా

ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన అనేది భారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ పథకం . ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15, 2024న ప్రారంభించారు. ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారని సమర్థ నిర్వహణకు తగ సూచనలు చేశారు. విద్యుత్ శాఖ ద్వారా ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్మెంట్ పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు .

ఇరిగేషన్ శాఖ ద్వారా త్రిబుల్ ఆర్ పథకం అమలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా , భూగర్భ జల శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాల పరిస్థితి, గ్రౌండ్ వాటర్ తగ్గకుండా తీసుకోవాల్సిన చర్యలు, అన్ని ఇండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో మున్సిపాలిటీల పనితీరు

శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తదితర విషయాలపై సమావేశాల ద్వారా చర్చించుకుని చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని కేంద్ర అభివృద్ధి పథకాల కార్యక్రమాల పురోగతిపై చర్యలు తీసుకుంటామన్నారు.

10 వ తరగతి లో మంచి రిజల్ట్ వచ్చిందని, బాల్యవివాహాలను, డ్రాప్ అవుట్లను అరికట్టేందుకు పదవ తరగతి పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

- **తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు.**
- **భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం బోనకల్, పెద్ద బీరవెల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బోనకల్ గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 58, పెద్ద బీరవెల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 200 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకా నగదే రారాజు

సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ నివేదిక వెల్లడి డిజిటల్ చెల్లింపులు ఎంతగా పుంజుకున్నా మన దేశ ఆర్థిక వ్యవస్థలో ఇంకా నగదు హవా కొనసాగుతోంది. గత పదేళ్లలో, చలామణిలో ఉన్న కరెన్సీ నోట్ల (నగదు) పరిమాణం 157 శాతం, ఏటీఎంల సంఖ్య 32 శాతం, బ్యాంకు శాఖల సంఖ్య 36 శాతం పెరగడం ఇందుకు ఉదాహరణ. బ్యాంకు లు, ఆర్థిక సంస్థలకు నగదు నిర్వహణ సేవలు అందించే సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ ఒక నివేదికలో ఈ విషయాలు వెల్లడిరచింది. గత ఆర్థిక సంవత్సరం (202425)లో దేశంలోని ఒక్కో ఏటీఎం నుంచి సగటున రూ.1.3 కోట్ల నగదు ఉపసంహరణలు (విత్‌డ్రాయల్స్) నమోదయ్యాయి. 201617 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది రూ.28 లక్షలు ఎక్కువ. గత ఏడాది మార్చి నాటికి చూసినా మన దేశ వినియోగదారుల చెల్లింపుల లావాదేవీల్లో 60 శాతం నగదు ద్వారానే జరిగాయి. దక్షిణ భారత్‌తో పోలిస్తే ఉత్తర భారత్‌లో నగదు హవా మరింత ఎక్కువగా ఉంది. నిజానికి దక్షిణ భారత్‌లో గత ఆర్థిక సంవత్సరం (2024 25) ఏటీఎంల నుంచి విత్‌డ్రా చేసే నగదు పరిమాణం వృద్ధి రేటు తగ్గింది. తమిళనాడు, తెలంగాణల్లో జీరో వృద్ధి రేటు నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో మైనస్ ఒక శాతం, కేరళలో మైనస్ 14 శాతం, కర్ణాటకలో మైనస్ రెం డు శాతం నమోదైంది. ఇదే సమయంలో బిహార్ లో 8 శాతం, ఢల్లీ, ఉత్తరప్రదేశ్‌ల్లో 4 శాతం, ఛత్తీసగఢ్, హిమాచల్ ప్రదేశ్‌ల్లో 2 నుంచి 3 శాతం నగదు విత్‌డ్రాయల్స్ పెరిగినట్టు సీఎంఎస్ ఇన్ఫో నివేదిక వెల్లడిరచింది.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు..

- **డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు భవైద్యంపై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు**
- **రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల, పొంగులేటి.**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని, దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే, 2024 25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని, దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి కలిగిందని అన్నారు.

రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.

22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలు అందించామని, రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని, 12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు.

సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని, 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.

గిరిజన కుటుంబాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగస్తుల అవసరాలను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వైద్యపరంగా ప్రజలు హైదరాబాద్ పై ఆధారపడకుండా ఇక్కడనే సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 4 వేల 100 కోట్ల నిధుల నుంచి రీజనల్ క్యాన్సర్ సెంటర్ 37 కోట్లతో వరంగల్ కు, ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మం జిల్లాలకు మంజూరు చేయబోతున్నామని అన్నారు.

ఎన్.సి.డి. రోగుల సంఖ్య రోజు, రోజుకు పెరుగుతోందని, దీనిని అరికట్టేందుకు ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం ప్రాంతంలో వ్యాస్కులర్ యాక్సిస్ సెంటర్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైం ను 18 నుంచి 14 నిమిషాలకు తగ్గించేందుకు నూతనంగా 213 అంబులెన్స్ ప్రారంభించామని, దీనిని 11 నిమిషాల తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ప్రత్యేకంగా ఆదివాసి మండలాల్లో 2 అంబులెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మిడ్ వైఫరీ కోర్సులు అందించేందుకు కృషి చేస్తామని, వీటి ద్వారా సి సెక్షన్ డెలీవరి తగ్గుతాయని అన్నారు.

పేదల వైద్యం, విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. జీవితంలో సడన్ గా వచ్చే వైద్య ఖర్చుల నుంచి సామాన్యులకు విముక్తి కలిగించేందుకు వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామని, అవసరమైన మేర మానవ వనరులు, పరికరాలు అందుబాటులో ఉంచామని అన్నారు.

రాష్ట్రంలో జాతీయ, స్టేట్ రహదారులపై సుమారు 90 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని, బ్లాక్ స్పాట్ లో వద్ద ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య శాఖలో సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని, నేడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు. మానవ వనరుల అభివృద్ధి రంగాలైన విద్యా, వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన యువతను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్ని కోట్లు ఖర్చు జరిగిన మానవ వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయని, ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రి మరింత విస్తరించాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని అన్నారు. అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన వైద్య కళాశాల వస్తుందని, సంవత్సర కాలంలో దీని నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులు ఇక్కడినుంచి ప్రారంభిస్తామని తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి మణిహారంగా ఉండే రింగ్ రోడ్డు పక్కన వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని, చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్నా స్థల సేకరణ చేసి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వైద్యం, విద్య రంగంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెట్టిన 1000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తూ వైద్య శాఖలో నూతన ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పేద రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సేకరించిన భూములకు ప్రత్యామ్నాయంగా మరో చోట భూ కేటాయింపులు చేశామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణిందర్ రెడ్డి, ఖమ్మం నగర మేయర్ నీరజ, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ దందా ఆపాలి-గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్

- **పేసా చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న అధికార యంత్రాంగం...**
- **ఇసుక క్వారీలో ఉపాధి కోల్పోతున్న స్థానిక ఆదివాసులు...**

**తెలంగాణ ముచ్చట్లు**
**నూగురు వెంకటాపురం ములుగు జిల్ల**



మండలంలోనిఇసుక క్వారీలకు అక్రమ గ్రావెల్ తరలిస్తున్నారని. ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని,గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అన్నారు.మండల పరిధిలోని ఆదివాసుల సమస్యల పట్ల ఆదివాసి గ్రామాల పర్యటనలో భాగంగా ఎదిర గ్రామంలో యువతతో సమావేశం ఏర్పాటు చేసి గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ.

ఏజెన్సీ ప్రాంతంలో 1/70 పేసా చట్టాలని నీరుగారుస్తూ ,ప్రభుత్వ భుములలో ఉన్న మొర్రం, ఇసుక ర్యాంపుకు అక్రమంగా భారీ వాహనాల ద్వారా తోలకలు జరుపుతూ,ఏజెన్సీ ప్రాంతంలో హక్కులు చట్టాలను అధికారులు కుని చేస్తున్నారని,వాటిని కాపడవాల్సిన స్థానిక తహాశీల్దార్ గారు ఏమాత్రం స్పందించకుండా ఉండటం ఇది ఎంత వరకు సమంజసమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టానికి అనుగుణంగానే గ్రావిల్ తవ్వకాలు జరపాలని డిమాండ్ చేశారు. అధికారులు కూడా అధికార పార్టీ నాయకుల వైపే ఏకపక్షంగా వహిస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా నడుచుకుంటున్నారని ఆయన మండి పడ్డారు.పంచాయత్స్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్' (పెసా) నిబంధనల ప్రకారం ఈ ప్రాంతంలోని ఇసుక రీచ్‌లను గిరిజన సహకార సంఘాలకే కేటాయించాలని. ఇసుక ర్యాంపులలో బినామీ వ్యవస్థ రద్దుచేసి పూర్తిస్థాయిలో ఆదివాసులకి ఇసుక రీచ్‌ల కేటాయింపు పెసా నిబంధనలకు అనుగుణంగా జరగాలి అన్నారు.అధికార పార్టీ నేతలు, అధికారులు కలిసి ఇసుక రీచ్‌ల అస్తవ్యస్తం చేస్తూ ఆదివాసుల అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ గ్రావెల్ దందా పై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ గ్రావెల్ నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు చర్యలు తీసుకొని పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాక తప్పదని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.ఈ సమావేశంలో చంటి,కృష్ణ ,సురేష్,పవన్,ప్రకాష్, అనిల్ ,తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

- **విజేతలకు బహుమతులు ప్రధానం**
- **పెద్దమందడి ఎస్ఐ శివకుమార్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**


క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ అన్నారు.పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలో గ్రామ దేవత పెద్దమ్మ పండుగ సందర్భంగా.. నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి.మొత్తం 30 క్రికెట్ జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. గత వారం రోజులుగా ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీల ఫైనల్ మ్యాచ్‌లో మణిగిల్ల మరియు పెద్దమందడి క్రికెట్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో మణిగిల్ల క్రీడాకారులు విజయం సాధించి విజేతగా నిలవగా, పెద్దమందడి జట్టు రెండవ స్థానాన్ని సాధించింది. గెలుపొందిన క్రీడాకారులకు పెద్దమందడి ఎస్సై శివకుమార్, గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయనీ, విద్యతో పాటు క్రీడల్లో కూడా యువత ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయివరకు ఎదగాలని సూచించారు.కార్యక్రమానికి లెక్చరర్ జ్ఞానేశ్వర్, మణిగిల్ల గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## జూనియర్ కళాశాలల అతిథి అధ్యాపకులను కొనసాగించాలి

- **ఉద్యోగ భద్రత కల్పించాలి.పెండింగ్ లో ఉన్న జీతాని ఇవ్వాలి.**
- **డి. వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్.**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులను కొనసాగించాలనీ,ఉద్యోగ భద్రత కల్పించాలనీ,పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల జీతాని ఇవ్వాలనీ కోరుతూ ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర మాజీ గర్ల్స్ కన్వీనర్,అతిథి అధ్యాపకురాలు సాదిన్ని.రజిని, డి.వై.ఎఫ్.ఐ,ఎస్. ఎఫ్.ఐ ఆధ్వర్యంలో స్థానిక చిమ్మపూడి గ్రామానికి ఓ వివాహ కార్యక్రమానికి విచ్చేసిన కొత్తగూడెం శాసన సభ్యులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని.సాంబశివరావు కి విన్నతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ఎఫ్. ఐ రాష్ట్ర మాజీ గర్ల్స్ కన్వీనర్,అతిథి అధ్యాపకురాలు సాదిన్ని.రజిని మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర వ్యాప్తంగా చాలి చాలని వేతనాలతో పేద విద్యార్థులకు చదువుచెప్పి ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. గత విద్యాసంవత్సరం ముగింపులో రెగ్యులర్ జూనియర్ అధ్యాపకుల నియకమంతో మేమంతా డిస్టబ్ అయ్యామని మమ్మల్ని వచ్చే విద్యాసంవత్సరం నుండి కొనసాగించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అలానే గత విద్యాసంవత్సరం పనిచేసిన నాలుగు నెలల జీతం పెండింగ్ ఉండటం వల్ల అతిథి అధ్యాపకులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే విడుదల చేయాలని ఆమె అన్నారు.వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులను కొనసాగించే విధంగా,ఉద్యోగ భద్రత కల్పించే విధంగా,పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల జీతాని ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి అతిథి అధ్యాపకుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సీపీఐ శాసన సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని.సాంబశివరావు నీ కోరారు. అతిథి అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. ఈ సందర్భంగా వెంటనే స్పందించి కూనంనేనీ మాట్లాడుతూ నేను గతంలోనే అసెంబ్లీలో అతిథి అధ్యాపకుల సమస్యలపై ప్రస్తించానని, మరల తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అతిథి అధ్యాపకుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని డి. వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యం.ఎల్.ఏ తో పాటు సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం.హేమంత్ రావు, సిపిఐ జిల్లా నాయకులు దండి.సురేష్, జానీమియ,మలేష్,డి.వై.ఎఫ్.ఐ,ఎస్.ఎఫ్.ఐ గ్రామ నాయకులు గాడిచర్ల.కోటేష్,గోపి,స్థానిక సీపీఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల రంగం పటిష్టత పై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

- **1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు**
- **వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి నియోజకవర్గ పరిధిలో నీటిపారుదల రంగాన్ని పూర్తిస్థాయిలో పటిష్ట పరిచేందుకు రూ.1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు వనపర్తి శాసనసభ్యులుతూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటుచేసే రిజర్వాయర్లు, కాలువలు, లిఫ్టులతో పాటు అనేక మరమ్మత్తులను దృష్టిలో ఉంచుకొని రూ.1323 కోట్ల రూపాయలకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేశామని ఇందుకు సంబంధించిన నివేదికలను పూర్తిస్థాయిలో తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.గొల్లపల్లి రిజర్వాయర్ బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్ కే ఎల్ ఐ డి 5, డి 8 కాలువల పటిష్టత, విస్తరణ, స్ట్రక్చర్ల ఏర్పాటు డిస్ట్రిబ్యూటరీ సిస్టం, బుద్ధారం కుడి, ఎడమ కాలువల పటిష్టత, గణపురం బ్రాంచ్ కెనాల్, కర్నే తండా లిఫ్ట్, కాశింనగర్ లిఫ్ట్ సంబంధించి పూర్తి వివరాలను సేకరించాలన్నారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని పలు చెరువులు కుంటలు చెక్ డ్యాముల నిర్మాణాలు మరమ్మత్తులను వెంటనే చెప్పటాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సిఈ సత్యనారాయణ రెడ్డి,ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి,డిసీఈ వెంకట్ రెడ్డి, ఈ ఈ కేశవరావు, జగన్మోహన్ రెడ్డి,డిఈ నరేందర్ రెడ్డి,అబ్దుల్ గఫార్, వెంకటరమణదేవి, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# సైన్యం చూపిన ధైర్యం దేశానికి గర్వకారణం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా సంఘీభావ ర్యాలీ

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రస్థావరాల పై దాడి చేసి భారత సైన్యం చూపిన ధైర్యం దేశానికే గర్వకారణం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. టీపీసీ ఆదేశానుసారం గురువారం నగరంలో భారత్ ఆర్మీకి మద్దతుగా సంజీవ రెడ్డి భవనం నుండి అమరవీరుల స్థూపం వరకు శాంతియుత సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు,కార్పొరేటర్లు, ప్రస్తుత,మాజి ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడు తూ..పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్ లో దాగిన ఉగ్రమూకలపై రుద్రతాండవమాడి, సింధూర్ ఆపరేషన్ విజయవంతంగా ముగించి సుమారు 80 మంది ఉగ్రవాదులను హతమార్చిందని అన్నారు.పాక్ లోని ఉగ్రవాద సంస్థల పై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు యావత్తు దేశ ప్రజలు గర్వపడేలా చేశాయని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి భారతీయ పౌరుడు భారత సైన్యానికి అండగా నిలబడాలని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్ పాల్గొన్న ప్రతి సైనికుడికి అభినందనలు తెలియజేశారు.జై హింద్ జై భరత్ అంటూ నినాదాలు తీశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహేర ముక్తార్, ఏ ఐ సీ సీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,నల్లమల వేంకటేశ్వర్లు, సాధు రమేష్ రెడ్డి,టి పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ, కమర్తపు మురళీ, రావూరి సైదుబాబు, గజ్జల లక్ష్మీ వెంకన్న,కొప్పేర సరిత ఉపేందర్,పల్లెబోయిన భారతీచంద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హారికానాయుడు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముదుముంతల గంగరాజు యాదవ్, కమతం రామకృష్ణ,వాసిం, మార్కెట్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఫజల్,నగర కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహరావు,మహమూద్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,బొమ్మ ఉదయ్, యూసఫ్,చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప ,ఊరుకొండ చంద్రిక, సుగుణ,బిక్కసాని స్వరూప, బలుసు లక్ష్మీ, రమాదేవి భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, యాసబోయిన శ్రీశైలం,నూకారపు వేంకటేశ్వరరావు, గడ్డికొప్పుల ఆనందరావు, నాగటి చంద్రం, భాస్కర్, ఆదర్శ నాయుడు, బెజ్జం గంగాధర్, క్రాంతి, కిరణ్, ఆర్ కె, ఇబ్రహీం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉదయం నిద్రలేవగానే గ్లాసుడు గోరువెచ్చని నీళ్లు తాగితే..!




చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగాలని పదేపదే చెబుతుంటారు. నిజంగా.. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగడం ఓ మంచి అలవాటు. అందుకే చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఈ విషయాన్ని పదేపదే చెబుతుంటారు. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? అవును. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మన ఆరోగ్యంలో అనేక మార్పులు వస్తాయట. ఆయుర్వేదం నుంచి సైన్స్ వరకు ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరమని చెబుతుంది. ఉదయం పూట నిద్ర లేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. ఇది పేగు కండరాలను కూడా సడలిస్తుంది. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరం పూర్తిగా నిర్విషీకరణ చెందుతుంది. ఈ నీరు శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి, శరీరాన్ని లోపలి నుంచి శుద్ధి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది నిమ్మకాయ, తేనె కలిపి తాగుతారు. ఇది నిర్విషీకరణ ప్రక్రియకు మరింత సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే ఉదయం గోరువెచ్చని నీరు తాగడం మంచిది. ఇది శరీర జీవక్రియను పెంచుతుంది. కాబట్టి, కేలరీలు వేగంగా కరుగుతాయి. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుందని వైద్యులు అంటున్నారు. శరీరం చురుగ్గా ఉంటుంది కూడా. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది కండరాలపై ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరిచి మేలు చేస్తుంది. దాని ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. అంతేకాకుండా గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.



# క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఈ పండు మస్తు పని చేస్తుంది..!


డ్రాగన్ ఫ్రూట్ లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు బాగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగాలు రాకుండా కాపాడుతాయి. వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్లు దరిచేరకుండా ఉంటాయి. ఈ పండు తినడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్ లో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. సాచురేటెడ్ కొవ్వులు కూడా చాలా తక్కువగా ఉంటాయి. ఒమేగా 3, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉండటం వల్ల గుండె బలంగా ఉంటుంది. హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉంటాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో బీటాసయానిన్స్, ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. వీటితో పాటు విటమిన్ సి కూడా శరీరానికి అందుతుంది. ఇవి శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్ కణాలు పెరగకుండా ఉండే అవకాశం ఉంటుంది. ఈ పండులో కాల్షియం, మెగ్నీషియం లాంటి పోషకాలతో పాటు ఫాస్ఫరస్ కూడా ఉంటుంది. ఇవి ఎముకలకు అవసరమైన పోషకాలు. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. ఎముకల బలహీనత రాకుండా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కేలరీలు మాత్రం చాలా తక్కువ. ఈ పండు తిన్నప్పుడు కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. దీంతో ఎక్కువగా తినకుండా ఉండే అవకాశం ఉంటుంది. బరువు అదుపులో ఉంచుకోవడానికి ఇది సహాయపడుతుంది.డ్రాగన్ ఫ్రూట్‌లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులకు ఉపయోగపడుతుంది. జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. పేగుల ఆరోగ్యం మెరుగవుతుంది.డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ ఒక్కసారిగా పెరగవు. అందువల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు తక్కువ అవుతాయి. డయాబెటిస్‌ను నియంత్రించుకోవాలనుకునేవారికి ఇది మంచిది. ఈ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి సహాయపడతాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. ముడతలు ఏర్పడకుండా ఉంటాయి. వయసు పెరిగినా చర్మం కాంతివంతంగా, యవ్వనం ఉట్టిపడేలా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు జుట్టును ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. దీంతో జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు మందంగా, పొడవుగా పెరుగుతుంది. జుట్టు ఆరోగ్యంగా కనిపించేందుకు ఇది సహాయపడుతుంది.

# నాన్ వెజ్ తినని వారికి అద్భుత వరం ఈ పండు..!



బంగారు రంగులో సువాసనలు వెదజల్లే పనస తొనలను ఎవరు ఇష్టపడరు చెప్పండి.. నిజానికిది సీజనల్ పండు. అందుకే డిమాండ్ కూడా కొంచెం ఎక్కువే. ఇది రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయని, మాంసానికి ప్రత్యామ్నాయంగా తినవచ్చని వైద్యులు సైతం చెబుతున్నారు. పనస పండులో ఆరోగ్యకరమైన పోషకాలు పుష్కలంటా ఉంటాయి. అందుకే వీటిని విరివిగా వినియోగిస్తారు. అనేక రకాల ఆహారాలలో కూడా ఉపయోగిస్తుంటారు. దీని వాసన ఆహార రుచిని రెట్టింపు చేస్తుంది. దీన్ని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, కాల్షియం, కార్బోహైడ్రేట్లు, ఎలక్ట్రోలైట్లు, ఐరన్, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇది ఇతర పండ్ల కంటే ఎక్కువ పోషకాలను కలిగి ఉంటుంది. పనస పండులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి డయాబెటిస్ వంటి వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. పనస పండు పోషకాలతో పాటు పొటాషియం, ఫైబర్‌ను అధికంగా కలిగి ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా సహాయపడుతుంది. పనస పండులో ఫైబర్, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. దాని విత్తనాలలోని ఈ సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. పనస పండులో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. పనసకాయను మితంగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. పనస పండు అధిక రక్తపోటును నియంత్రించడమే కాకుండా, గుండె సంబంధిత ఇతర ఆరోగ్య సమస్యలను కూడా నివారిస్తుంది. ఈ పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పనస పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, అజీర్ణం, మలబద్ధకం సమస్యలను క్రమంగా తొలగిస్తుంది. ఈ పండులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలో కనిపించే ఫ్రీ రాడికల్‌స్‌కు వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తాయి. అంతేకాకుండా శరీరంలో క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించడంలోనూ సహాయపడతాయి.

# సాయంత్రం 7 లోపు భోజనం ముగిస్తున్నారా..



సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం కేవలం ఆహార అలవాటు మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన జీవనశైలికి దారితీసే శక్తివంతమైన ఆచారం. ఈ సమయంలో భోజనం చేయడం జీర్ణక్రియను మెరుగుపరచడం నుండి గుండె ఆరోగ్యాన్ని కాపాడడం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఆయుర్వేదం, ఆధునిక శాస్త్రీయ అధ్యయనాలు ఈ అలవాటును బలంగా సమర్థిస్తాయి, శరీర గడియారాన్ని సమతుల్యం చేస్తూ, మానసిక, శారీరక శ్రేయస్సును పెంచుతాయి. సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం ఆరోగ్యకరమైన జీవనశైలిలో ముఖ్యమైన అలవాటు. ఈ సమయంలో భోజనం చేయడం వల్ల శరీరం జీర్ణక్రియ, జీవక్రియ, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ ఆచారం ఆయుర్వేదం, ఆధునిక శాస్త్రీయ అధ్యయనాలలో ఎప్పటినుంచో ప్రాచుర్యం పొందింది. సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం జీర్ణక్రియను గణనీయంగా మెరుగుపరుస్తుంది. రాత్రి సమయంలో శరీరం జీవక్రియ రేటు తగ్గుతుంది, జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తి మందగిస్తుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, దీనివల్ల అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తవచ్చు. ముందుగానే భోజనం చేయడం ద్వారా శరీరం ఆహారాన్ని సమర్థవంతంగా జీర్ణం చేస్తుంది, పేగు ఆరోగ్యాన్ని పెంచుతుంది. ఆయుర్వేదం ప్రకారం, సూర్యాస్తమయం తర్వాత రెండు గంటలలోపు భోజనం పూర్తి చేయడం జీర్ణ వ్యవస్థకు అనుకూలం. సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం బరువు నియంత్రణలో సహాయపడుతుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, శరీరం కేలరీలను శక్తిగా మార్చకుండా కొవ్వుగా నిల్వ చేస్తుంది, ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. అధ్యయనాల ప్రకారం, రాత్రి 7 గంటల్లోపు తేలికపాటి భోజనం చేసేవారిలో ఊబకాయం, ఇన్సులిన్ రెసిస్టెన్స్ ప్రమాదం తక్కువగా ఉంటుంది. ఈ అలవాటు జీవక్రియను సమతుల్యం చేస్తుంది, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది. రాత్రి 7 గంటల్లోపు భోజనం చేయడం నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, శరీరం జీర్ణక్రియపై దృష్టి పెడుతుంది, దీనివల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వంటి సమస్యలు కూడా రాత్రి నిద్రను భంగపరచవచ్చు. ముందుగానే భోజనం చేయడం ద్వారా శరీరం విశ్రాంతి స్థితిలోకి వెళ్తుంది, గాఢ నిద్రను ప్రోత్సహిస్తుంది. మంచి నిద్ర మానసిక ఆరోగ్యాన్ని, రోజువారీ శక్తిని పెంచుతుంది. సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆలస్య భోజనం రక్తంలో షుగర్ స్థాయిలు, ట్రైగ్లిజరైడ్‌లను పెంచుతుంది, ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనాల ప్రకారం, రాత్రి 7 గంటల తర్వాత భోజనం చేసేవారిలో గుండె సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. ముందుగా భోజనం చేయడం రక్తపోటును నియంత్రిస్తుంది, కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది, గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.





# భారత్ శక్తివంతమైన బదులు

(మొదటి పేజీ తరువాయి)

పాక్ దుస్సాహసంపై జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సమీక్షించారు. అనంతరం ఆయన పూర్తి వివరాలను ప్రధాని మోదీకి తెలియజేశారు. పాక్ దాడి తర్వాత ఫైసలాబాద్, సర్గోదాల్లోని ఆ దేశ రక్షణ వ్యవస్థలను భారత్ ధ్వంసం చేసింది. వాస్తవానికి బుధవారం రాత్రి నుంచీ దాడులకు ప్రయత్నిస్తున్న పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడిచేయడానికి 15 లక్ష్యాలను ఎంచుకుంది. దీన్ని ముందుగానే పసిగట్టిన భారత్ ఇంటిగ్రేటెడ్ కౌంటర్ మానవ రహిత ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థ (గ్రిడ్ అండ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు)తో విజయవంతంగా అడ్డుకుంది. పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లోని గగనతల రక్షణకు సంబంధించిన రాడార్లను, వ్యవస్థలను భారత్ గురువారం ఉదయం ధ్వంసం చేసింది. పాక్ రాజధాని నగరం ఇస్లామాబాద్‌లో గురువారం సైరన్ల మోత మోగింది. అదే సమయంలో ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కార్యాలయంలో సమావేశం జరుగుతుండటం గమనార్హం. గురువారం రాత్రి పాక్ మళ్లీ క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది.

జమ్మూ, ఉధంపుర్, అఖ్నూర్, పూంఛ్, రాజస్థాన్‌లోని జైసల్మేర్, పోఖ్రాన్, పంజాబ్‌లోని పఠాన్‌కోట్, జలంధర్ లక్ష్యంగా పాక్ ఈ డ్రోన్లను ప్రయోగించింది.

సత్వారా, సాంబా, ఆర్‌ఎస్ పురాల్లో క్షిపణి దాడులకు పాక్ ప్రయత్నించింది.

జమ్మూ విమానాశ్రయం సహా పలు కీలక ప్రాంతాలవైపు డ్రోన్లు వచ్చాయి. దీంతో ప్రజలంతా వెంటనే ఇళ్లలోకి వెళ్లిపోయారు. దుకాణాలను మూసివేశారు. గగనతల రక్షణ వ్యవస్థ ఈ డ్రోన్లను విజయవంతంగా అడ్డుకుని కూల్చేసింది. జమ్మూ సిటీలో విద్యుత్తు సరఫరాను అధికారులు నిలిపేశారు. కమ్యూనికేషన్ వ్యవస్థలు మూగబోయాయి.

జమ్మూలో పలు సైనిక కేంద్రాలున్నాయి. విమానాశ్రయంవద్ద భారీ శబ్దాలు వినిపించాయని స్థానికులు తెలిపారు.

జమ్మూ యూనివర్సిటీకి సమీపంలో 2 పాక్ డ్రోన్లను భారత్ ధ్వంసం చేసింది.

ఉరీలో పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ దాడులకు తెగబడింది.

జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడులు చేయాలని టెర్రరిస్టులకు పాక్ ఐఎస్ఐ సూచించింది. దీంతో అనంత్‌నాగ్‌లోని ఖుంద్రూలో ఉన్న ఆయుధ డిపోవద్ద పేలుళ్లకు వారు పాల్పడినట్లు సమాచారం.

ఉద్రిక్తతల దృష్ట్యా అఖ్నూర్, కిశ్త్‌వాడ్, సాంబా సెక్టార్‌లలో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరాను నిలిపేశారు. జమ్మూ జిల్లా వ్యాప్తంగా సైరన్లు మోగిస్తున్నారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీ చేసింది.


హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఐపీఎల్ మ్యాచ్‌ను భద్రతా కారణాలరీత్యా అర్ధంతరంగా రద్దు చేశారు.

పలు రాష్ట్రాల్లో అధికారులకు సెలవులను ప్రభుత్వాలు రద్దు చేశాయి. విద్యా సంస్థలకు సెలవులిచ్చాయి.

దిల్లీలో ప్రజలు ప్రముఖ ప్రదేశాల్లో తిరగడాన్ని నిషేధించారు.

'జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపుర్‌లను పాక్ డ్రోన్లు, క్షిపణులు లక్ష్యంగా చేసుకున్నాయి. వెంటనే వాటిని నిర్వీర్యం చేశాం. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు' అని రక్షణ శాఖ అధికార ప్రతినిధి గురువారం రాత్రి తెలిపారు.

అన్ని పారామిలిటరీ బలగాల డీజీలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్వయంగా మాట్లాడారు. పరిస్థితిని సమీక్షించారు.



**భారత సైనిక కేంద్రాలను పేల్చేశాం: పాక్**

సరిహద్దుల్లోని భారత సైనిక కేంద్రాలను పేల్చేశామని పాకిస్థాన్ సమాచారశాఖ మంత్రి అత్తావుల్లా తరార్ స్కైన్యూస్‌తోపాటు సీఎన్ఎన్‌కు తెలిపారు. 40 నుంచి 50 మంది భారత సైనికులు చనిపోయారని వివరించారు. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. అన్ని డ్రోన్లను అడ్డుకున్నామని స్పష్టంచేసింది.

**విద్యుత్తు నిలిపివేయడంతో అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయం పరిసరాల్లో అలముకున్న చీకట్లు**

పాక్‌లోని లాహోర్‌లో గురువారం పేలుళ్లు వినిపించాయి. వాల్టన్ ఎయిర్‌పోర్టు సమీపంలోని గోపాల్ నగర్, నసీరాబాద్ ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీ శబ్దాలు వినిపించడంతో సైరన్ల మోత మోగింది. దీంతో సియాల్‌కోట్, లాహోర్ విమానాశ్రయాల్లో విమానాలను రద్దుచేశారు. ఈ పేలుళ్లు వినిపించిన ప్రాంతాల పక్కనే పాక్ ఆర్మీ కంటోన్మెంట్ ఉంది. 5 నుంచి 6 అడుగుల డ్రోన్ కూలిపోవడం కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని స్థానిక అధికారులు వెల్లడించారు. కరాచీలోనూ ఈ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి.

భారత్ గురువారం జరిపిన డ్రోన్ దాడుల్లో ముగ్గురు మరణించారని, నలుగురు సైనికులు, 8మంది పౌరులు గాయపడ్డారని పాకిస్థాన్ ప్రకటించింది. లాహోర్, గుజ్రన్‌వాలా, చాక్వాల్, బహావల్‌పుర్, మియానో, కరాచీ, ఛార్, రావల్పిండి, అటోక్‌లలో ఇజ్రాయెల్ తయారీ 29 హారప్ డ్రోన్లను కూల్చివేశామని పాక్ సైన్యం అధికార ప్రతినిధి అహ్మద్ షరీఫ్ ఛౌదరి ప్రకటించారు. నాలుగు డ్రోన్లు లాహోర్ కంటోన్మెంట్ ప్రాంతంలో పడ్డాయని అధికారులు తెలిపారు. ఒక డ్రోన్ రావల్పిండి క్రికెట్ స్టేడియం దిశగా వచ్చిందని విదేశాంగశాఖ మంత్రి ఇషాక్ దార్ వెల్లడించారు. ఇస్లామాబాద్‌లో ఎటువంటి డ్రోన్ దాడులు జరగలేదని డిప్యూటీ కమిషనర్ నవాజ్ మెమన్ తెలిపారు. ఉద్యోగులంతా షెల్టర్‌లో ఉండాలని లాహోర్‌లోని అమెరికా కాన్సులేట్ సూచించింది. సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తమ పౌరులకు సూచించింది.

ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అన్ని మంత్రిత్వశాఖలు, విభాగాల కార్యదర్శులతో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో సివిల్ డిఫెన్స్ మెకానిజాన్ని బలోపేతం చేయడం, తప్పుడు వార్తలను ఎదుర్కోవడం, కీలక మౌలిక సదుపాయాల భద్రత గురించి చర్చించారు. నిరంతర అప్రమత్తత, స్పష్టమైన కమ్యూనికేషన్ ఉండాలని ప్రధాని పిలుపునిచ్చారు.

ప్రధాని నరేంద్ర మోదీతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ భేటీ అయ్యారు. సరిహద్దు గ్రామాల్లోని ప్రజల భద్రతపై వీరు చర్చించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అంశం గురించి మాట్లాడుకున్నారు. భారత్‌లోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని సరిహద్దు భద్రతా దళానికి చెందిన జవాన్లు హతమార్చారు. బుధవారం అర్ధరాత్రి పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో ఈ ఘటన జరిగింది.

రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దులవద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు.

పంజాబ్ ప్రభుత్వమూ కీలక చర్యలు తీసుకుంది. సరిహద్దుల్లోని 6 జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరగడంపై ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ఆందోళన వ్యక్తం చేసింది.

పాక్ చేతుల్లోనే.. ఉద్రిక్తతల తగ్గింపు అంశం పాకిస్థాన్ చేతుల్లోనే ఉందని విదేశీ వ్యవహారాలశాఖ కార్యదర్శి విక్రం మిస్రీ స్పష్టం చేశారు. పహల్గాం దాడి ద్వారా పాకిస్థానే ఉద్రిక్తతలను రెచ్చగొట్టిందని ఆయన పేర్కొన్నారు. 'మా లక్ష్యం ఉద్రిక్తతలను రెచ్చగొట్టడం కాదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పహల్గాం ఉగ్ర దాడులకు ప్రతీకారం తీర్చుకున్నాం. పాకిస్థానే రెచ్చగొట్టింది. మేం స్పందించాం. ఇప్పుడూ బంతి పాకిస్థాన్ కోర్టులోనే ఉంది' అని మిస్రీ పేర్కొన్నారు. 'అంతర్జాతీయ సమాజానికి దాయాది దేశం తప్పుడు సమాచారం అందిస్తోంది. పహల్గాం దాడులకు తామే బాధ్యులమని టీఆర్ఎఫ్ రెండు సార్లు ప్రకటించుకుంది. మరోవైపు.. తమ దేశంలో ఉగ్రవాదులు లేరని పాక్ చెబుతోంది. టీఆర్ఎఫ్ అనేది లష్కరే తయ్యిబా ముసుగు సంస్థ అని ఎన్నోసార్లు చెప్పాం. ఐరాసలో పహల్గాం ఉగ్రదాడి చర్చల్లో టీఆర్ఎఫ్ పాత్రను పాక్ వ్యతిరేకించింది. తగిన ఆధారాలను ఐరాసకు ఇప్పటికే అందించాం. ఐరాస నిషేధించిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ నిలయంగా ఉంది. ఉగ్రవాదాన్ని వదులుకునేందుకు పాక్ ఇప్పటికీ సిద్ధంగా లేదు. ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయడం పాక్‌లో ఆచారం. ఆపరేషన్ సిందూర్‌లో సామాన్య పౌరులు చనిపోయారనేది అవాస్తవం. ప్రార్థనా స్థలాలపై దాడి చేశామనేది కూడా అబద్ధమే. సిక్కులను లక్ష్యంగా చేసుకుని కశ్మీర్‌లోని గురుద్వారాలపై పాక్ దాడులు చేస్తోంది. తాజా దాడుల్లో ముగ్గురు సిక్కులు చనిపోయారు' అని మిస్రీ వివరించారు.

ఆపరేషన్ సిందూర్‌తో దిక్కుతోచని పాకిస్థాన్.. సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. కుప్వారా, బారాముల్లా, ఉరీ, పూంఛ్, మెంధార్, రాజౌరీ సెక్టార్లలో మోర్టార్లు, శక్తిమంతమైన శతఘ్నులతో కాల్పులకు తెగబడింది. దీంతో బుధ, గురువారాల్లో 16 మంది మరణించారు. ఇందులో ఐదుగురు చిన్నారులు, ముగ్గురు మహిళలున్నారు. పూంఛ్ సెక్టార్‌లో చనిపోయిన వారిలో లాన్స్‌నాయక్ దినేశ్ కుమార్ (32) ఉన్నారు. ఆయన హరియాణాకు చెందినవారు. మరోవైపు పాక్ కవ్వింపులను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది.




## పిఎన్‌బి ఫలితాలు ఆకర్షణీయం

### తగ్గిన మొండి బాకీలు

ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (202425) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.4,567 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.3,010.27 కోట్ల లాభాలతో పోల్చితే ఏకంగా 51.7 శాతం వృద్ధి నమోదయ్యింది. గడిచిన క్యూ4లో పిఎన్‌బి నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 3.8 శాతం పెరిగి 10,756.98 కోట్లుగా చోటు చేసుకుంది. 202425కు గాను రూ.2 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.2.90 లేదా 145 శాతం డివిడెండ్ చెల్లించడానికి పిఎన్‌బి బోర్డు ఆమోదం తెలిపింది. దీనికి వార్షిక సాధారణ సమావేశం (ఎజిఎం)లో వాటాదారుల అనుమతి లభించాల్సి ఉంటుంది. అదే విధంగా బేసల్ 111లో కంప్లయంట్ బాండ్స్‌ను జారీ చేయడం ద్వారా రూ.8,000 కోట్లు సమీకరించడానికి పిఎన్‌బి బోర్డు ఆమోదం తెలిపింది. 2025 మార్చి నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు (జిఎన్‌పిఎ) 178 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 3.95 శాతానికి తగ్గాయి. 2024 ఇదే మార్చి నాటికి 5.73 శాతం జిఎన్‌పిఎ చోటు చేసుకుంది. నికర నిరర్థక ఆస్తులు 0.73 శాతం నుంచి 0.40 శాతానికి పరిమితమయ్యాయి. గడిచిన క్యూ4లో గ్లోబల్ రుణాల జారీ 13.56 శాతం పెరిగి రూ.11,16,637 కోట్లకు చేరాయి. ఇవి 2024 మార్చి నాటికి రూ.9,83,325 కోట్లుగా ఉన్నాయి. ఆర్థిక సంవత్సరం 202425లో మొత్తం నికర లాభాలు రూ.16,630 కోట్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాదిలో రూ.8,245 కోట్ల లాభాలతో పోల్చితే రెట్టింపు పైగా వృద్ధి సాధించినట్లయ్యింది. ఇదే సమయంలో రూ.1,20,285 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.1,38,070 కోట్లుగా నమోదయ్యింది.

## ఆ పోస్టును అస్సలు నమ్మవద్దు..

టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రజలు తమ పనులను చాలా సులువుగా చేసుకోగలుగుతున్నారు. గతంలో రోజంతా కష్టబడి చేసే పనులు.. నేడు నిమిషాల మీద జరిగిపోతున్నాయి. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు విపరీతంగా పెరిగిపోయారు. వివిధ రకాల మోసాలతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులను కాజేస్తున్నారు. ముఖ్యంగా ఏటీఎంల దగ్గర అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. వాటితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఏటీఎంలో బ్యాంకు డెబిట్ కార్డును పెట్టే ముందు రద్దు చేయి బటన్‌ను రెండు సార్లు నొక్కితే మోసాల బారిన పడకుండా ఉండొచ్చని దాని సారాంశం. అది నిజమేనా.. దాని వెనుక ఉన్న అసలు సంగతి ఏమిటో తెలుసుకుందాం. ఏటీటఎంలో లావాదేవీలు నిర్వహించే ముందు మెషీన్ లోని రద్దు చేయి అనే బటన్ రెండు సార్లు నొక్కితే మంచిదని ఇటీవల సోషల్ మీడియలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. అది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో చాలామంది వినియోగదారులు దాన్ని నిజమనుకుంటున్నారు. ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు అలాగే చేస్తున్నారు. అసలు ఇది నిజమేనా అనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టు నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూర్ (పీఐబీ) రంగంలోకి దిగింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టును పరిశీలించింది. అనంతరం అది నకిలీ పోస్టుగా తేల్చింది. ఏటీఎం మెషీన్ లో అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వెల్లడిరచింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ పోస్టు చేయలేదని కూడా తేల్చి చెప్పింది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏటీటఎం వద్ద అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించింది. టెక్నాలజీపై అవగాహన పెంచుకుని, దానికి అనుగుణంగా లావాదేవీలు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపింది. ఆధునిక కాలంలో పెరిగిన సాంకేతికతతో బ్యాంకు లావాదేవీలు చాలా సులువుగా జరుగుతున్నాయి. గతంలో డబ్బులను తీసుకోవాలంటే ఉదయాన్నే బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ లైన్‌లో నిలబడి మన వంతు వచ్చాక డబ్బులను తీసుకునేవాళ్లం. ఈ పని చేయడానికి దాదాపు ఒక పూట సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతి ఊరిలోనూ ఏటీటఎం లు వచ్చేశాయి. ఏ సమయంలోనైనా అక్కడకు వెళ్లి చాలా సులువుగా డబ్బులు తీసుకోవచ్చు. అయితే ఏటీఎం వద్ద అనేక మోసాలు జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తల పేరుతో నకిలీ పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటితో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.




## కోల్ ఇండియాకు రూ.9,593 కోట్ల లాభాలు

దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారు కోల్ ఇండియా 202425 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 12 శాతం వృద్ధితో రూ.9,593 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.8,530 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 202425కు గాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.5.15 చెల్లించడానికి కోల్ ఇండియా బోర్డు నిర్ణయించింది. ఎజిఎం తర్వాత ఈ మొత్తాన్ని 30 రోజుల్లో చెల్లించనుంది. గడిచిన క్యూ4లో కంపెనీ మొత్తం వ్యయాలు రూ29,057 కోట్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.28,950 కోట్లుగా నమోదయ్యాయి. 202425లో మొత్తంగా 781.05 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసింది. ఇంతక్రితం 202324లో 773.65 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగింది. బుధవారం ఎన్ఎస్ఇలో కోల్ ఇండియా షేర్ 1.6 శాతం పెరిగి రూ.384 వద్ద ముగిసింది.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# పంజాబ్ కింగ్స్, ఢిల్లీ మ్యాచ్ రద్దు

ఐపీఎల్2025లో భాగంగా ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్ రద్దు అయింది. భద్రతా కారణాల దృష్ట్యా మ్యాచ్‌ను నిర్వహకులు రద్దు చేశారు. భారత్‌పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తల నడుమ స్థానికంగా బ్లాక్ అవుట్ విధించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మ్యాచ్‌ను మధ్యలోనే ఆపేశారు. ఐపీఎల్ చైర్మెన్ అరుణ్ ధుమాల్ స్వయంగా రంగంలోకి దిగి ప్రేక్షకులను స్టేడియం నుంచి బయటకు పంపించారు. జమ్మూలో జారీ చేయబడిన రెడ్ అలర్ట్ ఆధారంగా ముందు జాగ్రత్త చర్యగా ఈ మ్యాచ్‌ను రద్దు చేసినట్లు ధుమాల్ పేర్కొన్నారు. వర్షం కారణంగా గంట ఆలస్యంగా మొదలైన ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. పంజాబ్ స్కోర్ 10.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది.



ప్రియాన్ష్ ఆర్య ఔటైన వెంటనే స్టేడియంలో ఫ్లడ్ లైట్స్ ఒక్కసారిగా ఆగిపోయాయి. దీంతో ఫ్లడ్‌లైట్ల సమస్య తలెత్తడంతో మ్యాచ్ ఆగిపోయిందని అంతా భావించారు. కానీ భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు ఉద్దేశ్వపూర్వకంగానే ఫ్లడ్ లైట్స్ ఆపి, మ్యాచ్ రద్దు చేశారు. అయితే టెక్నికల్ ఫెయిల్యూర్ కారణంగానే మ్యాచ్‌ని రద్దు చేస్తున్నట్టుగా బీసీసీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. మ్యాచ్ రద్దు కావడంతో ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ జట్లకు చెరో పాయింట్ లభించింది.

# టెస్టులకు గుడ్‌బై రోహిత్ అనూహ్య నిర్ణయం



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బుధవారం సంచలన నిర్ణయం తీసుకున్నాడు. టెస్టు క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించాడు. ఇప్పటికే అంతర్జాతీయ టి20కి రోహిత్ వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తాజాగా టెస్టుల నుంచి కూడా తప్పుకున్నాడు. ఇక వన్డేల్లో మాత్రమే రోహిత్ టీమిండియాకు ప్రాతినిథ్యం వహించనున్నాడు. కొంతకాలంగా రోహిత్ టెస్టులకు వీడ్కోలు పలుకుతాడని జాతీయ మీడియాలో వార్తలు వినవస్తున్నాయి. వీటిని నిజం చేస్తూ హిట్‌మ్యాన్ సంప్రదాయ టెస్టు ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. రోహిత్ 67 టెస్టుల్లో టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాడు. అతని సారథ్యంలో భారత్ ఒక సారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరింది. నవంబర్ 6, 2013న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా రోహిత్ శర్మ టెస్టు క్రికెట్‌కు శ్రీకారం చుట్టాడు. ఇక కిందటి ఏడాది డిసెంబర్‌లో మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాపై చివరి టెస్టు మ్యాచ్ ఆడాడు. సుదీర్ఘ రోజుల పాటు సాగిన టెస్టు క్రికెట్ కెరీర్‌లో రోహిత్ ఎన్నో చిరస్మరణీయ రికార్డులను సాధించాడు. తొలి మ్యాచ్‌లోనే సెంచరీ సాధించి సత్తా చాటాడు. రోహిత్ కెరీర్‌లో మొత్తం 67 టెస్టు మ్యాచ్‌లలో భారత్ తరపున బరిలోకి దిగాడు. ఈ క్రమంలో 116 ఇన్నింగ్స్‌లు ఆడి 4302 పరుగులను సాధించాడు. 40.58 సగటుతో రోహిత్ ఈ పరుగులు నమోదు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ, మరో 18 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టెస్టుల్లో రోహిత్ అత్యధిక స్కోరు 212 పరుగులు. టెస్టుల్లో రోహిత్ 473 ఫోర్లు, 88 సిక్సర్లు కొట్టాడు. భారత క్రికెట్‌కు లభించిన అత్యుత్తమ క్రికెటర్లలో రోహిత్ ఒకడిగా పేరు తెచ్చుకున్నాడు. అతని సారథ్యంలో భారత్ టి20 ప్రపంచ కప్ గెలుచుకుంది. వన్డే వరల్‌డ్‌కప్‌లోనూ ఫైనల్‌కు చేరింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో కూడా జట్టును ఫైనల్‌కు చేర్చాడు. టీమిండియాకు ప్రాతినిథ్యం వహించడాన్ని జీవింతంలోనే అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తానని రోహిత్ శర్మ పేర్కొన్నాడు. టెస్టు క్రికెట్‌లో కెప్టెన్‌గా, బ్యాటర్‌గా తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు ప్రయత్నించానని తెలిపాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడడం ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపాడు. కాగా, టెస్టు క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్టు రోహిత్ బుధవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. తన నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నాడు. ఇదిలా వుంటే కొంతకాలంగా రోహిత్ సారథ్యంలో టీమిండియా టెస్టుల్లో వరుస ఓటములను చవిచూసింది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది. అంతేగాక ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలోనూ ఘోర పరాజయం చవిచూసింది. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్‌ను టెస్టు కెప్టెన్సీ నుంచి తప్పిస్తారనే వార్తలు వినవించాయి. ఈ ఊహాగానాలు నిజం కాక ముందే రోహితే టెస్టుల నుంచి తప్పుకోవాలని నిర్ణయించడం విశేషం.

# ఫైనల్లో భారత మహిళలు



మహిళల ముక్కోణపు వన్డే టోర్నమెంట్‌లో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. బుధవారం సౌతాఫ్రికా మహిళలతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 23 పరుగుల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. ఈ విజయంతో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 50 ఓవర్లలో 9 వికెట్లకు 337 పరుగులు చేసింది. తర్వాత లక్ష్ఛేదనకు దిగిన సౌతాఫ్రికా నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్లకు 314 పరుగులు మాత్రమే చేసి పరాజయం చవిచూసింది. ఈ ఓటమితో సౌతాఫ్రికా ఫైనల్ రేసు నుంచి వైదొలిగింది. ఇక ఆతిథ్య శ్రీలంక ఇప్పటికే తుది పోరుకు అర్హత సాధించింది. ఆదివారం భారత్‌శ్రీలంక జట్ల మధ్య ఫైనల్ సమరం జరునుంది. ఇక భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా విజయం కోసం తీవ్రంగా శ్రమించింది. అన్నెరి డర్‌క్‌సెన్, కెప్టెన్ చోల్ ట్రియాన్ అద్భుత పోరాట పటిమతో భారత బౌలర్లను హడలెత్తించారు. కీలక ఇన్నింగ్స్‌తో అలరించిన అన్నెరి 80 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 81 పరుగులు చేసింది. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన ట్రియాన్ 43 బంతుల్లోనే ఐదు సిక్సర్లు, 4 ఫోర్లతో 67 పరుగులు సాధించింది. ఇతర బ్యాటర్లలో మియానె స్మిత్ (39), తజ్మిన్ బ్రిస్ట్ (26), షంగెస్ (36) పరుగులు చేసినా ఫలితం లేకుండా పోయింది. టీమిండియా బౌలర్లలో అమన్‌జోత్ కౌర్ మూడు, దీప్తి శర్మ రెండు వికెట్లను పడగొట్టారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఆరంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. ఓపెనర్ ప్రతిక రావల్ (1), వన్‌డౌన్‌లో వచ్చిన హర్లిన్ డియోల్ (4) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (28) కూడా విఫలమైంది. ఇక కీలక ఇన్నింగ్స్ ఆడిన స్మృతి మంధాన ఆరు ఫోర్లతో 51 పరుగులు సాధించింది. మరోవైపు జెమీమా రోడ్రిగ్, దీప్తి శర్మ చిరస్మరణీయ బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నారు. ధాటిగా ఆడిన రోడ్రిగ్స్ 101 బంతుల్లోనే 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో 123 పరుగులు చేసింది. దీప్తి శర్మ 10 ఫోర్లు, రెండు సిక్సర్లతో 93 పరుగులు సాధించింది. దీంతో టీమిండియా స్కోరు 337 పరుగులకు చేరింది.

# ఈ రూమర్ ఎక్కడ పుట్టింది


ఎంత పెద్ద స్టార్ అయినా రాజమౌళి సినిమాలో నటించేటప్పుడు వేరే ఆలోచనలు చేయడం, ఇతర స్క్రిప్ట్ లు వినడం కానీ చేయరు. ఇదేమి జక్కన్న కండీషన్ కాకపోయినా ప్రాజెక్ట్ లో జరిగే ఆలస్యంతో పాటు ఇతర విషయాల పట్ల డైవర్షన్ రాకూడదనే ఉద్దేశంతో హీరోలు వేరే నెరేషన్లకు దూరంగా ఉంటారు. చాలా అరుదుగా మినహాయింపు లభిస్తుంది. ఆర్‌ఆర్‌ఆర్ టైంలో రామ్ చరణ్ కు ఆచార్యలో నటించే ఛాన్స్ దొరకడం అలాంటిదే. ప్రస్తుతం ఎస్‌ఎస్‌ఎంబి 29తో బిజీగా ఉన్న మహేష్ బాబు ఇటీవలే సమ్మర్ బ్రేక్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఎండలు మరీ ఎక్కువగా ఉండటంతో ఓ నెల ప్యాకప్ చెప్పారు. ఈ క్రమంలో ఎస్‌ఎస్‌ఎంబి 30కి రంగం సిద్ధమవుతోందనే పుకారు ఫ్యాన్స్ మధ్య హాట్ టాపిక్ గా మారింది. పెద్ది దర్శకుడు బుచ్చిబాబు మహేష్‌కు ఒక లైన్ వినిపించాడని, దాన్ని డెవలప్ చేసే పనిలో ఉన్నాడని వాటి సారాంశం. అయితే ఇది



నిజం కాదు. ఎందుకంటే పెద్ది తప్ప వేరే ప్రపంచం లేకుండా ఉంటున్న బుచ్చిబాబు దగ్గర వేరే కథలున్నాయి కానీ ఇప్పటికిప్పుడు వాటి మీద పని చేసే ఉద్దేశంలో తను ఎంత మాత్రం లేడు. పైగా పెద్ది తనకు లైఫ్ టైం ఆపర్చునిటీ. ప్రతి విషయంలో వెయ్యి రెట్లు ఎక్కువ జాగ్రత్త తీసుకుంటున్నాడు. ఇలాంటి పరిస్థితిలో ఇంకో హీరో దగ్గరికి వెళ్లేంత తీరిక ఎంత మాత్రం లేదు. ఇక మహేష్ బాబు సంగతి సరేసరి. ఎస్‌ఎస్‌ఎంబి 29 ఎప్పుడు పూర్తవుతుందో తెలియదు. అసలు ఒక భాగమా లేక సీక్వెల్ ఉంటుందా అనే క్లారిటీ లేదు. ఎంతలేదన్నా దీనికి రెండు సంవత్సరాల కనీస సమయం పడుతుంది. అప్పటిదాకా మహేష్ ఎవరిని కలిసే ఆసక్తి కూడా చూపించకపోవచ్చు.

# ట్రెండ్ అవుతున్న వింటేజ్ క్లాసిక్


ఈ మధ్య రీ రిలీజులకు పెద్దగా ఆదరణ దక్కడం లేదు. అందులోనూ ముప్పై నలభై సంవత్సరాల క్రితం వచ్చిన వాటిని మళ్ళీ థియేటర్లలో చూసేందుకు వింటేజ్ ఫ్యాన్స్ ఇష్టపడుతున్నారు కానీ ఇప్పటి మూవీ లవర్స్ కాదు. అందుకే ఆదిత్య 369కు ఎంత మంచి ప్రమోషన్లు చేసినా ఆశించిన స్థాయిలో ఆదరణ దక్కలేదు. ఈ నేపథ్యంలో జగదేకవీరుడు అతిలోకసుందరిని ఎలా రిసీవ్ చేసుకుంటారనే అనుమానం జనంలో లేకపోలేదు. అయితే మెల్లగా ఈ వింటేజ్ క్లాసిక్ బుక్ మై షో ట్రెండ్స్ లోకి వచ్చేసింది. గత ఇరవై నాలుగు గంటల్లో 6 వేల దాకా టికెట్లు అమ్ముడుపోయి శుభ శకునాలనే చూపిస్తోంది. ఇది మరీ పెద్ద నెంబర్ కాకపోయినా రేపటి కొత్త రిలీజులు శ్రీవిష్ణు సింగిల్, సమంత శుభం కన్నా ముందుగా ట్రెండిరగ్ లో రావడం విశేషమే. వైజయంతి మూవీస్ చేస్తున్న ప్రమోషన్లు దానికి దోహదం చేస్తున్నాయి. క్రమం తప్పకుండ ప్రోమోలు వదలడం, కౌంట్ డౌన్ పోస్టర్లు, చిరంజీవి రాఘవేంద్రరావుతో సుమ చేసిన ప్రత్యేక



ఇంటర్వ్యూ, రీ స్టోరేషన్ కోసం టీమ్ పడిన కష్టాలతో కూడిన ఒక వీడియో ఇవన్నీ ఆసక్తి పెంచేందుకు దోహదం చేశాయి. 1990 మే 9 రిలీజైన జగదేకవీరుడు అతిలోకసుందరి సరిగ్గా ముప్పై అయిదు సంవత్సరాల తర్వాత తిరిగి అదే డేట్ కి విడుదల కానుండటం అభిమానులకు స్పెషల్ మెమరీ అవుతోంది. హైదరాబాద్ లో సుదర్శన్, భ్రమరాంబ తదితర సింగల్ స్క్రీన్ల మార్నింగ్ షోలు ఆల్రెడీ హౌస్ ఫుల్ అయ్యాయి. ప్రసాద్ పిసిఎక్స్ స్క్రీన్లో నాలుగు 3డి షోలు వేస్తే ఫాస్ట్ ఫిల్లింగ్ కనిపిస్తోంది. పలు చోట్ల స్టాండీస్ పెట్టి వాటి ముందు జనాలు ఫోటోలు తీసుకుని జ్ఞాపకంగా ఉంచుకునేలా చేసిన ఏర్పాట్లు సోషల్ మీడియాలో పబ్లిసిటీ తీసుకొస్తున్నాయి.


# క్రేజీ దర్శకుడు హీరో అయితే ఎలా

సౌత్ దర్శకుల్లో రాజమౌళి, సుకుమార్, త్రివిక్రమ్ తర్వాత అంతకన్నా తక్కువో ఎక్కువో స్టార్ డం తెచ్చుకున్న వాళ్లలో లోకేష్ కనగరాజ్ ది మొదటి పేరు. తీస్తున్నది తమిళ సినిమాలే అయినా తెలుగులోనూ విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. ఇతని రేంజ్ ఎంతంటే నిన్న కూలి చిన్న టీజర్ వదిలితే అందులో నాగార్జున బ్యాక్ షాట్ గురించి సోషల్ మీడియా మొత్తం మాట్లాడుకునేంత. పాత కథలనే తనదైన స్టైలిష్ టేకింగ్ తో మాస్ ఎలివేషన్లతో పైసా వసూల్ చేయించే ఈ కమర్షియల్ దిగ్గజం త్వరలో హీరో కాబోతున్నాడనే వార్త అభిమానులను ఖంగారు పెడుతోంది. చెన్నై టాక్ చూస్తే నిజమే అనిపిస్తోంది. ధనుష్‌తో కెప్టెన్ మిల్లర్ తీసిన అరుణ్ మాతేశ్వరన్ డైరెక్షన్లో హీరోగా లోకేష్ డెబ్యూ జరగనుందని లేటెస్ట్ అప్డేట్. నిజానికి దర్శకులు కథానాయకులుగా మారడం చాలాసార్లు జరిగింది. కానీ సక్సెస్ అయిన వాళ్ళు తక్కువ. మంచి ఊపు మీదున్న టైంలో ఎస్వి కృష్ణారెడ్డి హీరోగా కనిపించాలనే తాపత్రయంతో వరస ఫ్లాపులు చూసి కెరీర్ ని త్వరగా ముగించుకున్నారు. వివి వినాయక్ తో నిర్మాత దిల్ రాజు అలాంటి ప్రయత్నమే చేయబోయి ప్రకటన ఇచ్చాక మానుకున్నారు. గతంలో దాసరి, భాగ్యరాజ్, ఉపేంద్ర లాంటి ఒకరిద్దరు మాత్రమే సక్సెస్ చవిచూశారు. గౌతమ్ మీనన్. సెల్వ రాఘవన్ ఆర్టిస్టులుగా సెటిలయ్యారు. అయినా వందల కోట్ల బడ్జెట్ లతో మల్టీస్టారర్లు తీస్తున్న టైంలో లోకేష్‌కి ఇలాంటి ఆలోచన ఎందుకు వచ్చిందోనని ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. అయినా తన ప్రయత్నం ఇదే మొదటిసారి కాదు. గతంలో శృతి హాసన్ తో కలిసి ఒక వీడియో సాంగ్ చేశాడు.



# శ్రీవిష్ణుకు షాకిచ్చిన బ్లాక్ బస్టర్ క్లైమాక్స్

కొన్ని సినీ సిత్రాలు విచిత్రంగా ఉంటాయి. అవి సదరు హీరోలు దర్శకులు చెప్పినప్పుడే బయటికి వస్తాయి. అలాంటిదే ఇది. ఎల్లుండి విడుదల కాబోతున్న సింగిల్ ప్రమోషన్లలో భాగంగా శ్రీవిష్ణు మా ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒక ఆసక్తికరమైన విషయం బయట పడిరది. 2021లో రిలీజైన అర్జున ఫాల్గుణ ఎంత పెద్ద డిజాస్టరో తెలిసిందే. ఫన్ ప్లస్ క్రైమ్ థ్రిల్లర్ గా దీని మీద రిలీజ్ కు ముందు మంచి అంచనాలు ఉండేవి. కానీ వాటిని అందుకోలేక బాక్సాఫీస్ దగ్గర తుస్సుమంది. అయితే దీనికి ముందు అనుకున్న ఇంట్రో, క్లైమాక్స్ ఎపిసోడ్స్ వేరు. వాటిని మార్చుకున్నారు. తీరా చూస్తే అవే పెద్ద మైనస్ అయ్యాయి. కట్ చేస్తే తొమ్మిది నెలల తర్వాత ఒక బ్లాక్ బస్టర్ వచ్చింది. ఊహించని విధంగా అర్జున ఫాల్గుణ కోసం ఏదైతే క్లైమాక్స్ అనుకున్నారో దాంట్లో అచ్చంగా అదే ఉంది. ఆ సినిమా సక్సెస్ లో అది చాలా కీలక పాత్ర పోషించింది. దీంతో శ్రీవిష్ణు టీమ్ షాక్ అయ్యింది. అంత క్వాలిటీగా, రిచ్ గా తాము తీయకపోయినా ఆర్టిస్టుల పెర్ఫార్మన్స్ తో తాము తీసింది చాలా బాగా వచ్చిందని, కానీ తర్వాత మార్చుకోవడం దెబ్బ కొట్టిందని వివరించాడు. ఒకవేళ ఒరిజినల్ గా అనుకున్న దానికే కట్టుబడి ఉంటే ఫలితం మారేదేమో అని చెప్పుకొచ్చాడు. పేరు చెప్పలేదు కానీ శ్రీవిష్ణు చెప్పిన క్లూస్ ని బట్టి చూస్తే అది కాంతార అయ్యుండొచ్చు. రెండు కథలు ఒకటే కాకపోయినా హీరో సరైన బాధ్యత లేకుండా బలాదూర్ గా తిరగడమనే పాయింట్ కొంచెం దగ్గరగా ఉంది. బహుశా అర్జున్ ఫాల్గుణకు తొలుత అనుకున్న ట్రీట్ మెంట్ కి ఫాంటసీ టచ్ ఉందేమో. అయినా క్లైమాక్స్ సంగతి పక్కనపెడితే ఈ సినిమాలో మిగిలిన అంశాలు కూడా ఏమంత ప్లస్ కాలేకపోయాయి.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in